


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 5 డిసెంబర్ 2025 పేజీలు 10


### రాజకీయ నాయకులకు

# మార్గదర్శకుడు కొణిజేటి రోశయ్య

## రవీంద్రభారతిలో రోశయ్య వర్ధంతి సభకు హాజరైన ప్రముఖులు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 4 : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య నేటి రాజకీయ నాయకులకు మార్గదర్శకుడని తెలంగాణ శాసనమండలి అధ్యక్షుడు గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. కొణిజేటి రోశయ్యే 4వ వర్ధంతి సభ తెలంగాణ భాషా సంస్కృతి శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతతో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుత్తా సుఖేందర్ రెడ్డి పాల్గొని తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోశయ్య సమయస్ఫూర్తి కలిగిన వ్యక్తి అని కొనియాడారు. క్రమశిక్షణకు మారుపేరు రోశయ్య అని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోశయ్య జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆలోచన అభినందనీయమన్నారు. రోశయ్య జీవితం భవితరాలకు తెలియజేయాలన్నారు. సుదీర్ఘకాలంగా రాజకీయ రంగంలో అనేక సేవలందించారని కీర్తించారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. రోశయ్య ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎమ్మెల్సీగా అనేక పదవులతో పాటు ఆర్థిక శాఖ మంత్రిగా పరిపాలనా దక్షత, ఆర్థిక నిపుణుడిగా మంచి పేరు సంపాదించుకున్నారని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రోశయ్య వ్యక్తిగతంగా ఎప్పుడూ పదవిని ఆశించకుండా,

మిగతా 2లో

# తెలంగాణ నృత్యం కాకతీయం

- కాకతీయం తెలంగాణ నాట్యం గ్రంథావిష్కరణ సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- ఆకట్టుకున్న పద్మజారెడ్డి వివరణాత్మక అభినయ ప్రసంగం

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 4 : ప్రముఖ నర్తకీమణి, నాట్య గురు పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ జి. పద్మజారెడ్డి గత పదేళ్లుగా వరంగల్ సమీప దేవాలయాల్లో, రామప్ప గుడిలో శిలా శాసనాలు, శిల్పాలు, వివిధ నృత్య గ్రంథాలు, జాయా పసేనాని రచించిన నృత్త రత్నావళి పరిశీలించి పరిశోధించి, నృత్య మేధావులతో చర్చించి రూపొం దించిన కాకతీయం తెలంగాణ నాట్యం గ్రంథావిష్కరణ సభ ప్రణవ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కూచిపూడి ఆధ్వర్యంలో గురువారం రవీంద్రభా రతిలో కనుల పండువగా నిర్వహించారు.

మిగతా 2లో





# హైదరాబాద్ 'మహా' నగరం... దేశంలోనే అతిపెద్ద మెట్రోపాలిటన్ సిటీగా అవతరణ

- 27 పురపాలికల విలీనంతో విస్తరించిన పరిధి.. మరింత పెరిగిన బాధ్యత
- సీఎం రేవంత్ నిర్ణయం చారిత్రకం.. శివార్లకూ సమాన అభివృద్ధి: మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో గాంధీ, అంబేడ్కర్ విగ్రహాల ఆవిష్కరణ

హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):దేశ ముఖచిత్రంలో హైదరాబాద్ ఖ్యాతి మరింత ఇనుమడించింది. 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లను జీహెచ్ ఎంసీలో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో హైదరా బాద్ ఇప్పుడు దేశంలోనే అతిపెద్ద మెట్రోపాలి టన్ నగరంగా అవతరిం చింది. ఈ చారిత్రక పరిణా మంపై నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం హైదరాబాద్ అభివృద్ధిలో సరికొత్త అధ్యాయమని కొనియాడారు.గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మహాత్మాగాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలను మేయర్, డిప్యూటీ మేయర్ ఆవిష్క రించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో చేపట్టిన సుందరీకరణ పనులను (ఫౌంటెన్, గేట్ ప్రాంగణం) వారు ప్రారంభించారు.

మిగతా 2లో



సూర్య
www.suryaa.com
శుక్రవారం
5 డిసెంబర్ 2025

## హైదరాబాద్ 'మహా' నగరం... దేశంలోనే అతిపెద్ద మెట్రోపాలిటన్ సిటీగా అవతరణ







**మొదటి పేజీ తరువాయి** : 2 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం.. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. "హైదరాబాద్ పరిధిని 650 చదరపు కిలోమీటర్ల నుంచి 2000 చదరపు కిలోమీటర్లకు విస్తరించడం ఒక సాహసోపేతమైన, గొప్ప నిర్ణయం. 27 పురపాలికల విలీనంతో నగరం భౌగోళికంగానే కాకుండా, అభివృద్ధి పరంగానూ భారీగా విస్తరించింది. ఈ అతిపెద్ద మహానగరానికి మేయర్, డిప్యూటీ మేయర్లుగా వ్యవహరించడం మాకు దక్కిన గౌరవంగా, గర్వకారణంగా భావిస్తున్నాం. ఈ విలీనంతో మాపై బాధ్యత మరింత పెరిగింది. ఇకపై కోర్ సిటీతో సమానంగా విలీన ప్రాంతాల అభివృద్ధి జరుగుతుంది. ప్రజలకు సేవలు మరింత వేగంగా, సులభంగా అందుతాయి" అని స్పష్టం చేశారు. కార్పొరేట్ లుక్‌తో జీహెచ్ఎంసీ.. దాదాపు రెండు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహనీయుల విగ్రహాలను నేడు ఆవిష్కరించుకోవడం ఆనందంగా ఉందని మేయర్ తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో హెడ్ ఆఫీస్‌కు కార్పొరేట్ స్థాయి లుక్ వచ్చేలా సుందరీకరణ పనులు పూర్తి చేసుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆర్.వి. కర్ణన్, అదనపు కమిషనర్లు, విభాగాధిపతులు, ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొని మహనీయులకు నివాళులర్పించారు. మాజీ సీఎం రోశయ్యకు నివాళిఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్, దివంగత కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మేయర్, డిప్యూటీ మేయర్, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రోశయ్య అజాతశత్రువు అని, ప్రజాజీవితంలో ఆయన సేవలు ఎనలేనివని ఈ సందర్భంగా వారు గుర్తుచేసుకున్నారు.

## రాజకీయ నాయకులకు మార్గదర్శకుడు కొణిజేటి రోశయ్య

**మొదటి పేజీ తరువాయి :** పార్టీ అప్పగించినా బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించారని తెలిపారు. ఆయన ఆశయాలను రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రోశయ్య రాజకీయాలకు అతీతంగా అనుభవజ్ఞుడిగా, అందరి గౌరవాన్ని పొందిన సీనియర్ నాయకుడిగా, ఆధునిక భీష్ముడిగా గుర్తింపు పొందారన్నారు. మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావు మాట్లాడుతూ.. రోశయ్య వర్ధంతి సభను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణమన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా తనను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం వి. హనుమంతరావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శాసనమండలి సభ్యుడు బొగ్గారపు దయానంద్, తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ అధ్యక్షురాలు కాల్వ సుజాత, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, మాజీ శాసనసభ్యులు గణేష్ గుప్తా, తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, కొణిజేటి రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు కొణిజేటి శివ సుబ్బారావు, తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా ఆసుపత్రికి కార్డియక్ వైద్య పరికరాలను వితరణ చేసిన డా.రెడ్డి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉస్మానియా ఆసుపత్రిలో కార్డియక్ క్యాత్ లాబ్‌కు యు.ఎస్.ఐ. నివసిస్తున్న ఎన్.ఆర్.ఐ. డా. రెడ్డి పూజా అండ్ శ్రీకర్ వీరారెడ్డి ఫౌండేషన్ తరపున గురువారం ఉస్మానియా ఆసుపత్రికివిచ్చేసి,కార్డియక్ క్యాత్ లాబ్‌కు కావల్సిన వైద్య పరికరాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్‌కు అందజేశారు. ఈ వైద్య పరికరాలు నిరుపేద రోగులకు ఎంతో ఉపయోగపడతాయని ఎన్.ఆర్.ఐ. డా. రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సి.ఎస్.ఆర్.ఎం.ఓ. -1 అడ్మిన్ డా. జయకృష్ణ, ఆర్.ఎం.ఓ.డా. సిద్ధిఖీ, ప్రొ. డా. రాజేంద్రప్రసాద్,కార్డియాలోజీ హెచ్.ఓ.డి. ప్రొ. డా. కె.ఎం.కె.రెడ్డి డాక్టర్ల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ ప్రత్యేకంగా కార్డియాక్ క్యాత్ లాబ్‌కు కావల్సిన ఖరీదైన వైద్య పరికరాలను వితరణ చేసిన ఒదుకుగాను ఎన్.జి.వో. సంస్థ ఎన్.ఆర్.ఐ. డా. రెడ్డి పూజా అండ్ శ్రీకర్ వీరారెడ్డి ఫౌండేషన్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ : సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేవరింటి మస్తాన్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : ఏఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ పిలుపు మేరకు టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ ఆదేశాల మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్‌లో పార్టీ సీనియర్ నాయకుడు దేవరింటి మస్తాన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఓట్ చోరీకి వ్యతిరేకంగా క్యాంపెయిన్ నిర్వహించారు. శ్రీ వివేకానంద నగర్‌లో ర్యాలీ తీస్తూ జనాల నుంచి సంతకాలు సేకరించారు. ఎన్నికల సంఘం పారదర్శకంగా పనిచేస్తూ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని ఈ సందర్భంగా మస్తాన్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో రవీందర్ ముదిరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, ఆదినారాయణ, బి. వెంకటేశ్వర్లు, పవన్ కుమార్, అనిల్ కుమార్, జాకిర్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలంగాణ నృత్యం కాకతీయం





**మొదటి పేజీ తరువాయి :**కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొని కాకతీయం గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాకతీయుల కాలం నాటి చరిత్రను పరిశోధించి ఒక శాస్త్రీయ నృత్య సంపదను వెలుగులోకి తీసుకురావడం గర్వకారణమని అభినందించారు. కాకతీయం పై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు తెలంగాణ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం మాట్లాడుతూ.. చరిత్రను పరిశోధించి తెలంగాణలో నాట్యానికి ఉన్న ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పడం అభినందనీయమన్నారు. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి యోగితా రాణా మాట్లాడుతూ.. పద్మజారెడ్డి గొప్ప సాహసం చేశారని, తెలంగాణలో కాకతీయుల కాలం నాటి నృత్య ప్రక్రియను వెలుగులోకి తీసుకొచ్చేందుకు పదేళ్లు శ్రమించారని అభినందించారు. తాను రచించిన ఈ ప్రత్యేక తెలంగాణ నాట్య గ్రంథాన్ని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ నేషనల్ బుక్ ట్రస్ట్, ఢిల్లీ వారు ప్రచురించారని డాక్టర్ పద్మజారెడ్డి తెలిపారు. కొరియోగ్రఫీ చేసిన నృత్యాంశాల గురించి వివరిస్తూ.. తన శిష్య బృందంచే తెలంగాణ వారసత్వం నృత్య అంశాలను కళ్ళకు కట్టేలా చూపించారని పేర్కొన్నారు. చరణ, రసకం, గొండలి, పేరిణి, గుస్సాడి, ఘటిసాని, కోలాటం, డప్పు, కందుక తదితర నృత్యాలు కాకతీయ కాలంలో ఉన్నాయని, వాటాన్నింటిని మేళవించి తెలంగాణకు ప్రత్యేక నాట్యం ఉండాలనే సదుద్దేశ్యంతో కాకతీయం అని నామకరణం చేసినట్లు డాక్టర్ పద్మజారెడ్డి వివరించారు. నటరాజ రామకృష్ణ పేరిణిని వెలుగులోకి తెచ్చారని, కానీ కాకతీయుల కాలంలో యుద్ధ కళలు, జానపదంతో పాటు శాస్త్రీయ సాంప్రదాయ నృత్య కళలు అనేకం విరాజిల్లాయని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పద్మశ్రీ డాక్టర్ శోభారాజు, పర్యాటక సాంస్కృతిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి . ఆచార్య , ప్రభుత్వ సలహాదారులు ఎంపీ జితేందర్ రెడ్డి, మార్గదర్శి ఎండి శైలజా కిరణ్, సీనియర్ పాత్రికేయులు సుశీల్ రావు, డాక్టర్ మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు పద్మజా రెడ్డి శిష్య బృందం ప్రదర్శించిన కాకతీయం నృత్యాంశాలు ఆకట్టుకున్నాయి.

## తారలై మెరిసే వీరులకు జేజేలు!!–'ఆర్ద్ర'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : నిత్యం వార్తల్లో ప్రభుత్వం , విప్లవకారుల మధ్య జరిగే కాల్పులు , మరణాలపై 'ఆర్ద్ర'తన కవిత్వంలో ఇలా స్పందించారు....!!

....అర్ధనారీశ్వరమే కాదు రెండు దేహాలు ఒకే చితిపై!చుట్టూ పేద వారే..గిర జనంలే!వీఐపీలు లేరు..ప్రభుత్వాలను వణికించింది ఈ అనామకులా!రాలిన రెండు ఎర్ర మందారాలు!ప్రజాస్వామ్యమేమీ గొప్పగా లేదనేది నిజమైనా..రాజ్యాంగం ఈ దేశాన్ని ఈ దిక్కునే పొమ్మంటుంది!ఏ వ్యవస్థను కీర్తంచడానికి లేదు..స్వప్నాలు స్వప్నాలే! ఉద్యమాల సారాన్ని కలుపుకునే ప్రజాస్వామ్యం వెలుగుతుంది!మండే స్యూర్యుణ్ణి నెత్తిన పెట్టుకుని మోయలేని మన నేతలు చిరుకిరణాలకే కిరణజన్యమై ఊపిరిపోసుకుంటారు!మరి నేతలు..వ్యవస్థలు మంటలతో చెలగాటమాడగలవా! విశ్వమంతా ధిక్కార స్వరాలపైనేగా యుద్ధాలు జరిగేది! ఇప్పుడు ఏ చావూ మనల్ని కదిలించదు! నిజం చెప్పడమే నిషేధమైన చోట విప్లవం ఓ అంటరాని పదం! చరిత్రను తిరగరాసేది విప్లవాలే..ఎన్నో త్యాగాల ఫలితమేగా ఇప్పటి మన జీవితాలు!పోరాటాలు వారివి..త్యాగాలు వారివి..జీవితం మాత్రం మనది! క్షమించండి వీరులారా!!కుటుంబ బంధాల్లో బతుకీడుస్తున్న వాళ్లం..జోహార్లు అని చెప్పడ కన్నీటి నివాళులు ఇవ్వగలం ..మన్నించండి! తారలై నింగిన మెరిసే మీకు పిడికిలి బిగించి జేజేలు చెబుతున్నాం!!

# యూనివర్సిటీ పార్ట్ - టైం అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈ నెల 7 న ఉస్మానియా యూనివర్సిటీకి ప్రజా పాలన అభివృద్ధి పలాలు అందించుల్లో భాగంగా విచ్చేయనున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వాగతం పలుకుతూ బాధ నివేదన సభను యూనివర్సిటీ పార్ట్ టైం అసిస్టెంట్ ప్రొఫెసర్లు స్థానిక హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో నిర్వహించారు. గురువారం డాక్టర్ సూరేపల్లి వెంకటరత్నం, డాక్టర్ పందరి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ హైయర్ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అతి తక్కువ వేతనంతో తరగతి బోధనకు రూ .700, ప్రాక్టికల్ రూ .350 మాత్రమే పొందుతున్నారు. అన్ని అకాడమిక్ అర్హతలు ఉన్నప్పటికీ, గత ప్రభుత్వాలు చేసినటువంటి నిర్లక్ష్య పూరిత వైఖరి మూలంగా ఈ విద్యా విధానం కొనసాగుతుందని, నేటి ప్రభుత్వం పరిష్కరించే సదురుద్దేశంతో ఉందని తెలిపారు. డిసెంబర్ 7న ఉస్మానియా యూనివర్సిటీకి రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్ట్ టైం అసిస్టెంట్ ప్రొఫెసర్లను కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ పరిధిలోకి తెచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇంతకుముందే తమ కమిషన్ నుంచి ప్రభుత్వానికి నివేదిక అందించామని, దాని ఫలితాలు వెనువెంటనే రాబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి వీరనారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీ , సైఫాబాద్ సైన్స్ కాలేజ్ , సికింద్రాబాద్ పీజీ కాలేజీ , నిజాం కాలేజీ , ఉస్మానియా యూనివర్సిటీ మెయిన్ క్యాంపస్ లకు చెందిన పార్ట్ టైం అసిస్టెంట్ ప్రొఫెసర్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రీమియా అకాడమీ వార్షికోత్సవం

ఖైరతాబాద్ మెజార్ న్యూస్ : ప్రముఖ అంతర్జాతీయ విద్యాసంస్థ ప్రీమియా అకాడమీ వార్షికోత్సవం 2025 వేడుకలు పాఠశాల ప్రాంగణంలో సాంస్కృతిక వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. 'స్థైర్యం (పట్టుదల) ఆత్మవిశ్వాసం (వ్యక్తిత్వం)' అనే సందేశంతో సాగిన ఈ వేడుకలు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ప్రత్యేక అనుభూతిని అందించాయి. ఈ కార్యక్రమానికి కార్గిల్ యుద్ధ వీరురాలు, ప్రేరణాత్మక నాయకురాలు కెప్టెన్ యషికా త్యాగి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె తన జీవన అనుభవాలను పంచుకుంటూ, కష్టాలను సవాళ్లుగా మలుచుకుని ముందుకు సాగినప్పుడే నిజమైన విజయాలు సాధ్యమని విద్యార్థులకు హితవు పలికారు. ధైర్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం జీవితంలో కీలకమని ఆమె చేసిన ప్రసంగం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. పాఠశాల సీనియర్ మేనేజ్మెంట్ ఆమెను ఘనంగా సత్కరించి, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అకాడమీ కట్టుబడి ఉందని తెలియజేసింది. ఈ ఏడాది సీనియర్ స్కూల్ థీమ్కు 'ఉద్భవిని: రైజ్ ఆఫ్ ది లయనెస్' అనే శీర్షికను ఎంచుకున్నారు. మహిళలలో దాగి ఉన్న అంతర్గత శక్తి, నాయకత్వ లక్షణాలు, అపార ధైర్యాన్ని ప్రతిబింబించేలా ఈ భావనను విద్యార్థులు వేదికపై సజీవంగా ఆవిష్కరించారు. తొమ్మిది మంది అసాధారణ మహిళల జీవితాలను ఆధారంగా తీసుకుని నృత్యం, సంగీతం, కథనాల రూపంలో చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కెప్టెన్ యషికా త్యాగి సంకల్పం, పి.వి.సింధు పట్టుదల, సుష్మితా సేన్ అంతర్గత బలం, సుష్మాస్వరాజ్ నాయకత్వం, అహల్యాబాయి హోల్కర్ న్యాయబద్ధత, వందన శివ సేవా దృక్పథం, రజియా సుల్తానా ధైర్యం,




పాల్కి శర్మ స్పష్టత, మంగళయాన్ బృందం దూరదృష్టి అంశాలను విద్యార్థులు ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. జూనియర్ స్కూల్ విద్యార్థులు 'ది కలర్స్ ఆఫ్ జాయ్' అనే థీమ్తో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతి రంగు ఒక విలువను సూచించేలా రూపొందించిన ఈ కార్యక్రమం ద్వారా దయ, సత్యం, ధైర్యం, దానం, ప్రేమ, అనుకూలత, ఆత్మపరిశీలన వంటి విలువలు మానవ జీవితాన్ని ఎలా మార్చగలవో చిన్నారులు అద్భుతంగా వివరించారు. రంగురంగుల వేషధారణ, చక్కటి వేదిక అలంకరణ, ఉత్సాహభరిత నృత్యాలు అందరి మన్ననలు పొందాయి. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థుల ప్రతిభ, సృజనాత్మకత, జట్టుగా పనిచేసే తత్వం, విలువల పట్ల నిబద్ధతను ప్రశంసిస్తూ పలువురిని ప్రత్యేకంగా సత్కరించారు. ప్రీమియా అకాడమీ వార్షికోత్సవం విద్యతో పాటు విలువల ఆధారిత వ్యక్తిత్వానికి దారి చూపే వేదికగా నిలిచిందని అతిథులు అభినందించారు.

# 9న రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్ల నిరసన




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనట్లయితే డిసెంబర్ 9న హైదరాబాద్ ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయం ముట్టడితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్లు నల్లబ్యాడ్జిలు ధరించి ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేస్తారని తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్స్ జెఏసి కన్వీనర్ బి. వెంకటేశం, జెఏసి నేతలు ఏం.ఏ. సలీం (తెలంగాణక్ జాగృతి), ఈ. ప్రవీణ్ (టి.యు.సి.ఐ), ఎస్. దయానంద్ (ఐ.ఎన్.టి.యు.సి), రామ్ రెడ్డి, (ఐ.ఎఫ్.టి.యు), ఎస్. రామ్ కిషన్ (బి.ఆర్.టి.యు), ఏ. సత్తి రెడ్డి (టి.ఏ.డి.ఎస్), ఫి.యాదగిరి (టి.ఎన్.టి.యు.సి) ఎస్. అశోక్, ఏం. కృష్ణ, ఏం. నరసింహ (ఏఐటీయూసీ) హెచ్చరించారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఆటో డ్రైవర్ల అన్ని సంఘాల యూనియన్ నాయకులు హైదరాబాద్ హిమాయత్ ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో గురువారం సమావేశమై అనంతరం జరిగిన మీడియా సమావేశంలో జెఏసి కన్వీనర్ బి.వెంకటేశం మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలపై మొత్తం 12 డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచితే ఇప్పటివరకు కేవలం ఒక్క హామీని మాత్రమే అమలు చేయడం దారుణమన్నారు. ఆటో డ్రైవర్ల హక్కులను గత ప్రభుత్వం విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వమైనా తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చకపోతే వచ్చే అసెంబ్లీ శీతాకాల సమావేశాల సందర్భంగా చలో అసెంబ్లీకి పిలుపునిస్తామని వారు హెచ్చరించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆటో డ్రైవర్లకు ప్రతి ఏటా రూ.12 వేలు, ప్రమాద బీమా, సంక్షేమ బోర్డు ఏర్పాటు తదితర డిమాండ్లను అమలు చేయాలని కోరారు. రూ.5 లక్షల ప్రమాదబీమాను రూ.10 లక్షలకు పెంచాలని, 50 ఏళ్లు నిండిన ఆటో డ్రైవర్లకు పెన్షన్ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మహాలక్ష్మి పథకం (ఆర్ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం) అమలు చేసి, ఆటో డ్రైవర్లకు తీవ్ర అన్యాయం చేశారని, ఆ సమయంలో ఆటోడ్రైవర్ల సమస్యలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ ప్రతి ఏటా రూ.12 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చినా, అది నేటికీ అమలు కావడంలేదన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల సందర్భంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ పేరుతో ఘనంగా సంబురాలు చేసుకుంటున్నారని, ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు అమలు చేస్తే తాము కూడా ప్రభుత్వంతో కలిసి సంబురాలు చేసుకుంటామన్నారు. ఎపిలో మహాకూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ప్రతి యేటా రూ.15 వేలు చెల్లిస్తున్నదని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఒలా, ఉబర్, ర్యాపిడో వంటి సేవలను నిలి పివేసి, వాటి స్థానంలో ప్రభుత్వమే ఒక కొత్త యాప్ తీసుకురావాలని కోరారు. ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటివరకు రాష్ట్రంలో 169 మంది ఆటో డ్రైవర్లు మరణించారని, వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# హైదరాబాద్కు 'ప్రపంచ వారసత్వ' శోభ!

- నగరంలోని చారిత్రక కట్టడాలను పరిశీలించిన బోర్డో మెట్రోపోల్ బృందం
- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్తో ప్రత్యేక భేటీ
- పారిస్-హైదరాబాద్ నగరాల మధ్య సహకారానికి త్వరలో సమగ్ర ప్రతిపాదన





వారసత్వ నగరంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా ఫ్రాన్స్కు చెందిన 'బోర్డో మెట్రోపోల్' ప్రతినిధి బృందం గురువారం నగరంలో పర్యటించింది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసిన ఈ బృందం, నగర చారిత్రక వైభవం, వారసత్వ కట్టడాల పరిరక్షణపై సుదీర్ఘంగా చర్చించింది. ?చారిత్రక కట్టడాల పరిశీలన ఆర్కిటెక్చర్ %ు% అర్బన్ హెరిటేజ్ హెడ్ అన్-లోర్ మోనియట్ నేతృత్వంలోని ఈ బృందం పాతనగరంలో విస్తృతంగా పర్యటించింది. చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియంలతో పాటు ఉస్మానియా ఆసుపత్రి, సర్దార్ మహల్, ఖుర్షీద్ జా దేవడి, పాత ఎంసీహెచ్ కార్యాలయాలను సందర్శించి అక్కడ జరుగుతున్న పునరుద్ధరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. అంతకుముందు కుతుబ్ షాహీ టూంబ్స్ వద్ద జరుగుతున్న ల్యాండ్స్కేప్ పనులను బృందం సభ్యులు ఆసక్తిగా తిలకించారు. ?మూసీ ప్రక్షాళనపై ఆసక్తి జీహెచ్ఎంసీ కమిషనర్, అదనపు కమిషనర్ అనురాగ్ జయంతి, క్యాక్యా సుదా అధికారులతో జరిగిన సమావేశంలో... మూసీ రివర్ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టు వివరాలను కమిషనర్ ఫ్రెంచ్ బృందానికి వివరించారు. రాబోయే రోజుల్లో పారిస్-హైదరాబాద్ నగరాల మధ్య సాంకేతిక, సాంస్కృతిక సహకారానికి సంబంధించి ఒక సమగ్ర ప్రతిపాదనను బోర్డో మెట్రోపోల్ సిద్ధం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ బృందంలో ఫ్రాన్స్ డిప్యూటీ కాన్సల్ పాస్కల్ లోరో, హ్యూగో కువెట్ తదితరులు ఉన్నారు.

## మాడ్గుల సర్పంచ్ బిఆర్ఎస్ మద్దతు అభ్యర్థినిగా జెల్ల అంజమ్మ నామినేషన్

మాడ్గుల, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 04): మాడ్గుల గ్రామపంచాయతి సర్పంచ్ అభ్యర్థినిగా బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు, విజయడైరీ మాజీ చైర్మన్ జెల్ల యాదయ్యగౌడ్ సతీమణి జెల్ల అంజమ్మ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తన భర్త జెల్ల యాదయ్య గౌడ్, మాడ్గుల మాజీ సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్ లతో కలిసి ఆమె మాడ్గుల రైతువేదిక క్లస్టర్ లో నామినేషన్ పత్రాలను అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు జెల్ల యాదయ్య గౌడ్ మేజ్ర న్యూస్ తో మాట్లాడుతూ బిఆర్ఎస్ మద్దతు సర్పంచ్ అభ్యర్థినీగా జెల్ల అంజమ్మ గురువారం నామినేషన్ తొలి ప్రతిని దాఖలు చేయడం జరిగిందని, శు క్రవారం బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి మండల కేంద్రంలో నామినేషన్ దాఖలుకు హాజరుకానున్నట్లు తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE, MEDCHAL–MALKAJGIRI DISTRICT, AT: KUSHAIGUDA**
**O.S. No. 892 OF 2025**

Between:
**1. Smt. M. Sundari**, W/o. Late K.S. Muralidharan
**2. Sri M. Anand**, S/o. Late K.S. Muralidharan
**3. Sri M. Arunachalam**, S/o. Late K.S. Muralidharan
All are R/o Flat No.301, Block–I, May Flower Park, Mallapur, GHMC Kapra Circle, Uppal, Medchal–Malkajgiri District, Telangana. ... Plaintiffs

**AND**

**1. The Tahsildar / Mandal Revenue Officer**, Uppal Mandal.
**2. All Concerned** ... Defendants

To,
**ALL CONCERNED**

Please take notice that the above-named Plaintiffs have filed the above suit for **Declaration of Legal Heirship** of **Late Sri K.S. Muralidharan**. As per Court directions, this Public Notice is issued to inform that any person having objections or claims regarding the Legal Heirship of the Suit Schedule Property must appear before this Hon'ble Court on **31-12-2025 at 10:30 A.M.**, either personally or through an Advocate. If no person appears, the matter will be decided in accordance with law.

**Suit Schedule Property:**
Flat No.301, Block–I, May Flower Park, Mallapur, GHMC Kapra Circle, Uppal, Medchal–Malkajgiri District, Telangana.

**// By Order of the Court //**
**SHIV RANJANI.K**, Advocate,
Sun Shinee Residency,
Narasimha Nagar Colony, Mallapur,
Flat No.303, 3rd Floor, Hyderabad – 500076. **Mobile No: 8332941853**

## ప్రజలు ఇబ్బందుల్లో ఉండగా విజయోత్సవాలా? కాంగ్రెస్‌పై రవికుమార్ యాదవ్ విమర్శలు



కొండాపూర్,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు, 66 హామీలలో ఎన్ని నెరవేర్చింది ప్రజలకు స్పష్టంగా చెప్పాలి. ప్రజలు ఇబ్బందులు పడుతున్న వేళ విజయోత్సవాలు, వారోత్సవాలు నిర్వహించడం సబబు కాదు అని బీజేపీ శేరిలింగంపల్లి ఇంఛార్జి రవి కుమార్ యాదవ్ అన్నారు.గురువారం మజీద్ బండలో బీజేపీ మండలి కార్యాలయంలో జిల్లా ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ రెండేళ్ల ప్రజా వంచక పాలనపై నిరసనగా ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో జరగబోయే మహాధర్నా కార్యక్రమానికి నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో తరలి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లు అన్న పేరు చెప్పి వెన్నుపోటు పొడిచిందని, యువతకు నిరుద్యోగ భృతి, విద్యార్థులకు విద్యా భరోసా, మహిళలకు నెలకు రూ. 2500, పెళ్లికి లక్ష రూపాయలు, తులం బంగారం వంటి హామీలను అమలు చేయలేక ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు."గతంలో బీఆర్ఎస్‌ను ప్రజలు ఎలా తరిమికొట్టారో, ఇదే ఉత్సాహంతో కాంగ్రెస్‌ను కూడా తరిమికొట్టడానికి సిద్ధంగా ఉన్నారు" అని రవి కుమార్ యాదవ్ పేర్కొన్నారు.ఇక ముందు కూడా ప్రజా సమస్యలపై నిరసనలు, పోరాటాలు కొనసాగుతాయని, ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేసే వరకు సమరభేరి ఆగదని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ గౌడ్, కార్యదర్శి మాణిక్ రావు, సీనియర్ నాయకులు వసంత్ యాదవ్, గోపాల్ రావు, డివిజన్ అధ్యక్షుడు అరవింద్, శివాసింగ్, వేణుగోపాల్ రెడ్డి, డివిజన్ నాయకులు అజిత్, భూపాల్ రెడ్డి, సత్యనారాయణ రాజు, మహిళా నాయకురాలు పద్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా...'దత్తాత్రేయ జయంతి

### ఆలయాలతో ఆధ్యాత్మికత పెంపు : మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ పరిధిలోని వాణినగర్ విజయ వినాయక దేవస్థానంలో గురువారం భక్తి శ్రద్ధలతో 'దత్తాత్రేయ జయంతి' ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజ కార్యక్రమానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు హజరై స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయాలు ఆధ్యాత్మిక భావన పెంపుకు నిలయాలు అని అన్నారు. ఆలయాల అభివృద్ధికి ఎల్లవేళలా తన వంతు సహాయ సహాయకారాలు ఉంటాయని స్పష్టం చేశారు . స్వామి వారి ఆశీస్సులతో ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని మైనంపల్లి హన్మంతరావు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సిరిగిరి రాజు, పివి సత్యనారాయణ,బలరాం, వీరభద్రరావు, జన్న య్య, లక్ష్మి, ఈఓ వెంకన్న, ఆలయ పండితులు వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియ ర్ నాయకులు బి కే శ్రీనివాస్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, జీ ఎన్ వీ సతీష్ కుమార్, వివిధ డివిజన్ ల అధ్యక్షులు వైనాల ప్రవీణ్, సంపత్ గౌడ్, పోతుల వినోద్ యాదవ్, సయ్యద్ మబ్బు, సంతోష్ రాందాస్ ముదిరాజ్, బాబు, సత్యనారాయణ, ఆశా, ప్రభ, ఇందిరా ప్రియదర్శిని, బాలరాజుయాదవ్, ఆగమయ్య, సురేష్ సింగ్, ఇస్తారి, రామచందర్ తదితరులు పాల్గొన్నారు

## బ్రహ్మ,విష్ణు, మహేశ్వరుల అంశాలతో జన్మించిన దైవం దత్తాత్రేయ స్వామి

### పట్లోళ్ల నాగిరెడ్డి గురుస్వామి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల అంశాలతో జన్మించిన దైవం దత్తాత్రేయ స్వామి అని పట్లోళ్ల నాగిరెడ్డి గురుస్వామి అన్నారు. గురువారం శ్రీ గురు దత్తాత్రేయ స్వామి వారి జయంతి సందర్భంగా భారత్ నగర్ కాలనీలో హరి హరి క్షేత్రం దేవస్థానంలో దత్తత్రేయ జయంతి ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహించారు. భారత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి గురుస్వామి మాట్లాడుతూ స్వామి జయంతి సందర్భంగా అభిషేకం, విష్ణు సహస్రనామ పారాయణం, విశేషమైన పూజలు, భక్తి గీతాలతో స్వామివారిని సేవించుకొని, వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మన హిందు సంస్కృతి సంప్రదాయలకు పట్టుకొమ్మలైన ఆధ్యాత్మిక సంస్కృతిని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి పి సతీష్ బాబు, సూర్య నారాయణమూర్తి, బి ఆర్ నాగేశ్వరరావు, అప్పా బజార్ నరేష్, శ్రీనివాస్, పూచా మధుసూదన్ రావు, రాంబాబు గౌడ్, వెంకటేష్ యాదవ్, సత్యం శ్రీరంగం, తూము వేణు, రఘు, తూముమనోజ్ కుమార్, కర్క పెంటయ్య, తూము సంతోష్, తూము శ్రావణ్ కుమార్, పంచశీల శ్రీనివాస్, అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, వికే రావు , రామకృష్ణ, చప్పిడి శీను, శ్రీనివాస్ గౌడ్, రామ్ అగర్వాల్, హనుమంతరావు, నాంచారయ్య, పి ఆర్ కె రాజు, దత్త సురేష్, ఆనంద్, కళ్యాణి, డాక్టర్ జానకి, భాను ప్రకాష్, తూము ఎల్లారావు, హరి ప్రసాద్, సుధాకర్ రెడ్డి, సాంబశివారెడ్డి, పట్టాభి రెడ్డి, మణెమ్మ, బుచ్చిబాబు వెంకటేశ్వర్, వెంకటేశ్వరరావు, గోపాల్ రెడ్డి, నరేంద్ర గౌడ్, అనిల్, రాంప్రసాద్, సింగర్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వైకల్యం శరీరానికే.. ఆత్మస్థైర్యానికి కాదు

### డీసీ ప్రశాంతి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 3న శేరిలింగంపల్లి సర్కిల్%-%20 డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి ఆధ్వర్యంలో కొండాపూర్ మసీదుబండ ప్రభుత్వ కమిటీ హాల్‌లో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీ ప్రశాంతి మాట్లాడుతూ"వైకల్యం శరీరానికే గానీ, ఆత్మ స్థైర్యానికి కాదు. దివ్యాంగులు అన్ని రంగాల్లో ఎదగడానికి ప్రభుత్వం అన్ని విధాల సహాయం చేస్తుంది" అని తెలిపారు. ప్రతి మూడు నెలల కు ఒకసారి దివ్యాంగులతో సమావేశాలు నిర్వహించి, వారి సమస్యలను పరిష్కరి ంచే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దివ్యాం గులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆమె శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి మల్లేశ్వరి, సి.ఓ. శ్రీకాంత్, జిహెచ్ఎంసి అధికారులు, దివ్యాంగుల పట్టణ సమైక్య అధ్యక్షులు మేకల అశోక్‌కుమార్ ముదిరాజ్‌తో పాటు దివ్యాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ యువతకు వెన్నెముక ముప్పు

### సైలెంట్‌గా పెరుగుతున్న డిస్క్ సమస్యలు

### (20-40 ఏళ్ల మధ్య స్పైన్ సంబంధిత ఫిర్యాదులు 70% పెరుగుదల)



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: పెరుగుతున్న టెక్ ఉద్యోగాలు, సుదీర్ఘమైన స్క్రీన్ టైమ్ సరైన అవగాహన లేని ఫిట్‌నెస్ విధానాలు హైదరాబాద్‌లోని యువత ఆరోగ్యానికి పెనుముప్పుగా మారుతున్నాయి. ముఖ్యంగా 20 నుంచి 40 ఏళ్ల వయసువారి లో వెన్నెముక (స్పైన్) సమస్యలు గత కొన్నేళ్లుగా ఆందోళనకర స్థాయిలో పెరుగుతు న్నాయని నిపుణులు హెచ్చరిస్తు న్నారు. నగర ఆరోగ్య కేంద్రాల గణాంకాల ప్రకారం, ఈ వయస్సు వర్గంలో స్పైన్ సంబంధిత ఫిర్యాదులు 65%-%70% వరకు పెరిగాయి. ఎండోస్కోపిక్ %ఆ% మినిమల్ ఇన్వాసివ్ బ్రెయిన్, స్పైన్, నర్వ్ సర్జన్ డాక్టర్ (లెఫ్ట్ కల్నల్) శ్రీనివాస్ ముక్కమాల మెడికవర్ హాస్పిటల్ చందానగర్ మాట్లాడుతూ "స్క్రీన్ మీద దృష్టి కేంద్రీకరించి గంటల తరబడి కూర్చోవడం, తగని ఎర్గోనామిక్స్‌తో పని చేయడం, ఒత్తిడితో కూడిన జీవనశైలి హైదరాబాద్ యువత ఆరోగ్యాన్ని నిశ్శబ్దంగా దెబ్బతీస్తున్నాయి. కేవలం 18%-%30 ఏళ్ల వయస్సులోనే డిస్క్ ప్రోలాప్స్, నర్వ్ కంప్రెషన్, సయాటికా వంటి తీవ్రమైన సమస్యలు పెరుగుతున్నాయని ఆయన హెచ్చరించారు. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో చిన్న వయసులోనే చాలా మందికి తీవ్రమైన శస్త్రచికిత్సలు తప్పకపోవచ్చని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఐటీ/ ఐటిఈఎస్ ఉద్యోగులు: రోజుకు 8 గంటలకుపైగా కంప్యూటర్ ముందు కూర్చునేవారిలో 72% మందికి వెన్ను, మెడ నొప్పుల లక్షణాలు కనిపిస్తున్నాయి. వీరిలో 25%-%30% మందికి నర్వ్ కంప్రెషన్ కు దారితీసే స్థాయి సమస్యలు ఉన్నట్లు అంచనా. ఫిట్‌నెస్ ఔత్సాహికులు: తప్పు వెయిట్లు, సరైన 'ఫారం' లేకుండా చేసే జిమ్ ట్రైనింగ్ వల్ల స్పోర్ట్స్-రిలేటెడ్ డిస్క్ ఇంజరీలు 40% పెరిగాయి.విద్యార్థులు: భారీ బ్యాగులు, గంటల తరబడి గేమింగ్, ఆన్‌లైన్ క్లాసుల కారణంగా విద్యార్థుల్లో పోష్చర్ డిస్టర్బెన్స్ కండరాల బిగుసుకుపోయే సమస్యలు సాధారణమవుతున్నాయి.**వెన్నెముక సమస్యలకు దారితీస్తున్న 4 కీలకాంశాలు,...** తప్పు పోష్చర్ : 'టెక్-నెక్': తలను ముందుకు వంచి మొబైల్ లేదా ల్యాప్‌టాప్ చూడటం వల్ల కేవలం తల బరువే 5%-%6 కిలోల నుండి 25 కిలోల వరకు పెరిగినట్టుగా స్పైన్‌పై ఒత్తిడి పడుతుంది. ఒత్తిడి : ఒత్తిడి వల్ల కండరాలు నిరంతరం బిగుసుకుపోయి మెడ వీపు ప్రాంతంలో మసిల్ స్పాసమ్స్‌కు, రక్తప్రసరణ తగ్గడానికి దారితీస్తుంది. తప్పుడు వ్యాయామం: ట్రైనర్ లేకుండా లేదా తప్పు పద్ధతిలో వెయిట్ లిఫ్టింగ్ చేయడం వెన్నెముకకు నష్టం చేస్తుంది. నిద్ర అలవాట్లు: అధికంగా మెత్తగా ఉండే పరుపులు వాడటం లేదా ఒకే భంగిమలో ఎక్కువ సమయం నిద్రించడం స్పైన్ కఠినతకు దారితీస్తుంది. డాక్టర్ శ్రీనివాస్ ముక్కమాల యువతకు ఈ సమస్యను అధిగమించడానికి కొన్ని ముఖ్యమైన సూచనలు అందించారు: ఎర్గోనామిక్ సెటప్: కంప్యూటర్ స్క్రీన్‌ను కంటి సమానంగా ఉంచాలి. వెన్నెముకకు మద్దతు ఇచ్చే కుర్చీని ఉపయోగించాలి. మైక్రో బ్రేక్స్ తప్పనిసరి: ప్రతి 45 నిమిషాలకోసారి సీటు నుండి లేచి 2-3 నిమిషాలు నడవడం లేదా సులభమైన స్ట్రెచ్‌లు చేయడం అలవాటు చేసుకోవాలి.కోర్ బలోపేతం: ప్లాంక్స్, బ్రిడ్జ్ వంటి వ్యాయామాలతో వెన్నెముకకు మద్దతు ఇచ్చే కండరాలను బలోపేతం చేసుకోవాలి. నొప్పిని నిర్లక్ష్యం చేయవద్దు: మూడు లేదా నాలుగు రోజుల కంటే ఎక్కువగా వెన్ను నొప్పి కొనసాగితే వెంటనే స్పైన్ నిపుణుడిని సంప్రదించాలి.

## మాజీ సీఎం రోశయ్యకు ఘన నివాళి



హయత్ నగర్, మేజర్ న్యూస్: మాజీ సీఎం రోశయ్య వర్ధంతి సందర్భంగా ఆయన ఫొటోకు పలువురు నివాళులర్పించారు. గురువారం లకిడికాపూల్ లోని ఆయన విగ్రహానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# టీఎన్‌జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభం అయిన క్రికెట్ టోర్నమెంట్



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః టీఎన్‌జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం గగన్‌మహల్‌లోని ప్రభుత్వ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఏడ్యుకేషన్‌లో ఘనంగా ప్రారంభం అయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ సెంట్రల్ అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.హుస్సేనీ,అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్,కోశాధికారి సత్యనారాయణగౌడ్‌లు విచ్చేసి,టోర్నమెంట్‌ను ప్రారంభించారు. నేతలు,ఇతర ఉద్యోగ సంఘాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్,ఎస్.ముజీబ్‌హుస్సేనీలు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు వృత్తిపరంగా ఎంతో నిబద్ధతతో ఉంటారోవ్యక్తిగత జీవితంలోకూడా అంతే క్రమశిక్షణతో మెలగాలని వారు సూచించారు. క్రీడలు ఉద్యోగులందరిని ఒకే చోటకు తీసుకువచ్చి, పని ఒత్తిడిన తగ్గించి,మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. యూనియన్ కేవలం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికే కాకుండా,వారిలో సామాజీక చైతన్యాన్ని ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రొత్సహించేందుకు క్రీడలను కూడా ప్రొత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖాదర్ బిన్ హసన్,టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్,కార్యదర్శి కురాడి శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్,కోశాధికారి జె. బాల్‌రాజ్,ముఖీమ్ ఖురేషి, శ్రీధర్,వైదిక్ శస్త్ర,తూంకుంట రాజు, నగర అధ్యక్షులు కె. శ్రీకాంత్, కార్యదర్శి హరికృష్ణలు,ఇతర సంఘాల నేతలు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# సామాజిక సేవతోనే మానసిక సంతృప్తి

## కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్ష, ఉపాధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్, నరోత్తమకుమార్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసమాజ హితం కోరుతు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, 77 ఏళ్ల స్వాతంత్ర్య భారత దేశంలో నేటికి అనేక మంది తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని అలాంటి వారికి తమ వంతు సేవలు అందించాలనే లక్ష్యంతో కృష్ణ గోపాల్ సేవా సమితి ముందుకు సాగుతుందని సేవా సమితి అధ్యక్షుడు కపిల్‌కుమార్ అగర్వాల్, ఉపాధ్యక్షుడు నరోత్తమకుమార్, కుష్ అగర్వాల్‌లు తెలిపారు. కృష్ణ గోపాల్ సేవా సమితి సేవా కార్యక్రమాలలో భాగంగా గురువారం దత్తాత్రేయ జయంతి సందర్భంగా సేవా సమితి ఆలయంలో ప్రసాదం పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు కపిల్‌కుమార్ అగర్వాల్, ఉపాధ్యక్షులు నరోత్తమ్‌కుమార్‌లు మాట్లాడుతూ కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యం ఏదో విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వృద్ధాశ్రమాలు. అనాధాశ్రమాలలో అన్నదానాలు, అల్పాహారం పంపిణీ, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడంతో పాటు పేదలకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సిద్దార్ద్ పాల్కం, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం అందించాలి

## యూసఫ్‌గూడ సర్కిల్ అధికారులకు ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఆదేశాలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జీహెచ్ఎంసీ యూసఫ్‌గూడ సర్కిల్-19 కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి నేతృత్వంలో గురువారం విభాగాల అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జూబ్లీహిల్స్ శాసనసభ్యులు వి. నవీన్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజల నుండి వస్తున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు.సమావేశంలో పాల్గొన్న విభాగాలు: ఈ సమావేశంలో రెవెన్యూ, ఇంజనీరింగ్, శానిటేషన్, మలేరియా, యూసీడీ , యూబీడీ , స్ట్రీట్‌లైట్, టౌన్ ప్లానింగ్, రాంకీ వంటి అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు. తమ తమ శాఖలకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితులు, పెండింగ్ పనులు, మరియు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై అధికారులు వివరాలను తెలియజేశారు.



ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సూచనలు: ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం కల్పించడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా: రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్‌లైట్స్, పబ్లిక్ హెల్త్, మౌలిక సదుపాయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ప్రమాదకర ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలి. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులతో కలిసి స్పష్టమైన సమయపట్టిక రూపొందించాలి. ప్రజలకు కనుబడే విధంగా పనిచేస్తూ, పారదర్శకత పాటించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# దత్త జయంతి

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : దత్త జయంతి అద్భుతంగా జరిగింది. రామ సన్నిధానం లో శైలజ కిషోర్ ఇంకా వారి సన్నిహితుల నేతృత్వం లో జరిగిన ఈ పండుగ లో బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి విచ్చేశారు. లలితా శర్మ, అన్నపూర్ణ, వల్లి, మాధవి, రజని, కల్యాణి , పెద్ద సంఖ్యలో ఇతరులు కూడా పాల్గొన్నారు. మనోజ్ఞ వెంకటేశ్వర స్వామి, అమ్మ వారి పాటలు పాడి భక్తులను పరవశింప చేశారు. అటు పిమ్మట అన్న ప్రసాదం భక్తులకు అందించారు.



## గాన గంధర్వుడు ఘంటసాల

సిహెచ్.వి.ఆర్.కె మూర్తి

తెలుగు పాటకి మీ గొంతు ఓ అలవాలం,
ప్రతి రాగములో దాగున్నది భావ గోళం,
మీ గానంలో దొరుకును సుఖాల సోపానం,
అది ప్రతి శ్రోతకి శాశ్వతమైన సంగీత స్నానం.
ఘంటసాల నిజంగానే గాన లోకపు మహారాజు

మేజర్‌న్యూస్ః వనస్థలిపురం



# ఘనంగా శ్రీ రేణుక అమ్మవారి కళ్యాణ మహోత్సవం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బీదలబస్తీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ జమదగ్ని సమేత శ్రీ రేణుకాదేవి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి స్థానికులు, బస్తీవాసులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం దేవాలయం ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్థానిక కార్పొరేటర్ సామల హేమ, కాంగ్రెస్‌నాయకుడు దాడిగ సందీప్, ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ రామలింగేశ్వర ఆలయ వ్యవస్థాపకులు నోముల ప్రకాష్, భవన నిర్మాణ దారులు ఏడుకొండు, బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# రూపకల్పన, పరంజాలపై అవగాహన

## క్షేత్ర సందర్శనలో ఆచరణాత్మక అనుభవాన్ని పొందిన గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నిర్మాణంలో కాంక్రీటుకు కావలసిన ఆకారాన్ని ఇవ్వడానికి ఉపయోగించే ఫార్మ్ వర్క్ (రూపకల్పన), నిర్మాణ పనులలో ఎత్తులో ఉన్న ప్రదేశాలకు చేరడానికి, పనిముట్లు కార్మికులకు ఇవ్వడానికి ఉపయోగించే పరంజాల గురించి గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు క్షేత్ర సందర్శనలో స్వీయ అనుభవాన్ని గడించారు. వాస్తవ సమయంలో ఫార్మ్ వర్క్, స్కాఫోల్డింగ్ లపై లోతైన అవగాహనను పొందారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు అమిత్ భట్టాచార్య, తపతి తపస్విత భంజా మార్గదర్శనంలో గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఐదో సెమిస్టర్ విద్యార్థులకు ఈ క్షేత్ర స్థాయి సందర్శనను ఇటీవల నిర్వహించారు. ఫార్మ్ వర్క్ పద్ధతులను స్వయంగా చూడటానికి, ఇందులో ఉన్న భాగాలను అధ్యయనం చేయడంతో పాటు వాస్తవ నిర్మాణ ప్రాజెక్టులలో ఉపయోగించే పద్ధతులను అన్వేషించడానికి ఈ క్షేత్ర సందర్శన విద్యార్థులకు ఒక ప్రత్యేక అవకాశాన్ని కల్పించింది. కలప, ప్లైవుడ్, లోహంతో సహా వివిధ రకాల ఫార్మ్ వర్కులను విద్యార్థులు పరిశీలించి, నిర్దిష్ట నిర్మాణ అవసరాల ఆధారంగా వాటిని ఎలా ఎంచుకుంటారో తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న భవనాన్ని సందర్శించడం ద్వారా విద్యార్థులు సిద్ధాంతం, అభ్యాసం మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించగలిగారు. లోడ్ బదిలీ విధానాలు, మద్దతు వ్యవస్థలు, నిర్మాణ క్రమం వంటి కీలకమైన అంశాలపై వారి అవగాహనను మెరుగుపరచుకున్నారు. ఈ ఆచరణాత్మక అనుభవం తరగతి గది అభ్యాసాన్ని బలోపేతం చేయడమే కాకుండా, భవన నిర్మాణ పరిశ్రమకు అవసరమైన ఖచ్చితత్వం, ప్రణాళిక, సాంకేతిక నైపుణ్యం పట్ల వారి అవగాహనను మరింత పెంచింది.



ఇందిరానగర్ కళింగ సంఘం జగన్నాదం గురుస్వామి అధ్వర్యంలో 41 ఒకరోజు మండలం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఇందిరానగర్ అధ్యక్షుడు పి.మోహన్ యాదవ్ ఎన్.శంకర్ వి.వెంకటేష్ ఎ.బాబాగౌడ్ తథితారులు. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

# శ్రీహరి చందనం కవితా సంపుటి ఆవిష్కరణ




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ : సాహిత్యం మెదడులోని ఎన్నో ఆలోచనలను ఆలోజింపజేస్తుందని, అందుజేత సాహితీ సృజన చేసే ప్రతి రచయిత తమ ఆలోచనల్లో స్పష్టత ఉండాలని ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కెవి రమణ 3అన్నారు . భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఎవర్ గ్రీన్ యూత్ అసోసియేషన్, మానస ఆర్ట్స్ థియేటర్స్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత నేతాజీ రచించిన శ్రీహరి చందనం కవితా సంపుటి ఆవిష్కరణ సభ రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కెవి రమణ చారి పాల్గొని కథా సంపుటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవుని జీవన వైవిధ్యం నేతాజీ తన కవితలలో తెలియజేశారని పేర్కొన్నారు . అధ్యక్షత వహించిన నేటి నిజం సంపాదకుడు బైస దేవదాసు మాట్లాడుతూ.. నేతాజీ చిన్న కవితలలో అర్థవంతమైన భావాన్ని చెప్పారని వివరించారు. సాహితీ వేత్త ఆచార్య మాసన చెన్నప్ప మాటాడుతూ.. విస్తృతంగా చదివే లక్షణం ఉన్న నేతాజీ మరింత విస్తృత ఆలోచనలు చేసి రచనలు చేయాలని ఆకాంక్షించారు . ప్రముఖ సాహితీవేత్త భండారుపల్లి రామచంద్ర రావు స్వాగతం పలికిన సభలో ప్రముఖ సంఖ్య శాస్త్ర నిపుణుడు దైవజ్ఞశర్మ, నక్క భాస్కర్, కవి రఘుశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## వియోనా హాబ్స్, ఎలిటియో బి ఎల్‌డిసి చిమ్నీలతో ప్రీమియం కిచెన్ పోర్ట్‌ఫోలియోను విస్తరించిన క్రాంప్టన్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : మారుతున్న భారతీయ కుటుంబాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆవిష్కరణ, నాణ్యతకు ప్రతీకగా నిలిచిన క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ 'స్మార్ట్ ఇన్‌సైడ్, స్టన్నింగ్ అవుట్‌సైడ్' థీమ్‌తో వియోనా హాబ్స్ సిరీస్, ఎలిటియో బి ఎల్ డి సి చిమ్నీ సిరీస్‌లను విడుదల చేస్తూ తన ప్రీమియం కిచెన్ పోర్ట్‌ఫోలియోను విస్తరించింది, ఆధునిక వంటగదులు కేవలం వంటకే కాకుండా సౌకర్యం, శైలి, భద్రత కలిసిన జీవన ప్రదేశాలుగా మారుతున్న నేపథ్యంలో వినియోగదారుల లోతైన అవసరాలపై చేసిన అధ్యయనంతో రూపొందించిన ఈ ఉత్పత్తులు సీల్డ్ బర్నర్స్, డైరెక్ట్ ఫ్లేమ్ టెక్నాలజీ, ఫ్లేమ్ ఫెయిల్యూర్ సేఫ్టీ, స్లాబ్ కటింగ్ అవసరం లేని హైబ్రిడ్ హాబ్ డిజైన్‌లతో పరిశుభ్రత, గ్యాస్ ఆదా, భద్రతను అందిస్తుండగా మరోవైపు 1900 క్యూబిక్ మీటర్ల ప్రతిగంట సక్షన్, పేటెంట్ పొందిన ఆటోక్లీన్, స్మార్ట్ ఆన్ ఫీచర్లతో కూడిన బి ఎల్ డి సి చిమ్నీలు పొగ, వాసనల సమస్యను నిశ్శబ్దంగా, శక్తివంతంగా తొలగించి వంటను సులభతరం చేస్తాయని క్రాంప్టన్ పేర్కొంది, ఈ సందర్భంగా సంస్థ లార్జ్ కిచెన్ అప్లయెన్సెస్ అండ్ న్యూ బిజినెస్ హెడ్ ఆరుషి అగర్వాల్ మాట్లాడుతూ రోజువారీ జీవితంలో ఎదురయ్యే నిజమైన సమస్యలకు అర్థవంతమైన, స్మార్ట్ పరిష్కారాలనే క్రాంప్టన్ ఆవిష్కరణగా భావిస్తోందని, శుభ్రపరిచే ఇబ్బందులు తొలగించి ఆధునిక సౌందర్యంతో గర్వపడే వంటగదిని అందించడమే లక్ష్యమని తెలిపారు, ఈ కొత్త ఉత్పత్తులకు మద్దతుగా మెటా, యూట్యూబ్ తదితర డిజిటల్ మాధ్యమాల్లో ప్రచారం ప్రారంభించగా వియోనా హాబ్స్, ఎలిటియో బి ఎల్ డి సి చిమ్నీలు ప్రస్తుతం దేశవ్యాప్తంగా అధీకృత రిటైల్ అవుట్‌లెట్‌లలో అందుబాటులోకి వచ్చాయని కంపెనీ ప్రకటించింది.

## ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ వెల్ఫేర్ అసోసియేషన్...రంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బి. రమణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నామని వెంకటేష్ నేత తెలిపారు. కాగా, జిల్లా కార్యదర్శిగా ఎన్ కె బి మణి, జిల్లా కోశాధికారిగా పి.రవి చారి, జిల్లా ముఖ్య సలహాదారుడిగా ఎస్. నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులుగా ఎం శ్రీనివాసరావు, ఎస్ నవీన్ రావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా వి వేణుగోపాల్ రెడ్డి , ఏ గణేష్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎం ఉదయ్ గౌడ్, కే జానారెడ్డి, సత్యం గౌడ్, జిల్లా అడ్వైజర్ కమిటీ సభ్యులుగా ఎం బిక్షమయ్య, జి కృష్ణారెడ్డి , బి శ్రీనివాస్ రాజు, కె.వెంకటేశ్వరావు, కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు.

# క్రీడల అభివృద్ధికి అంకిత భావం

### శివసేనారెడ్డి జన్మదినాన ఎల్బీ స్టేడియం వేదికగా శుభాకాంక్షల వెల్లువ



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్‌గా రాష్ట్ర క్రీడా రంగానికి నాయకత్వం వహిస్తున్న కె. శివసేనారెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని చారిత్రక ఎల్బీ స్టేడియంలో హర్షాతిరేక వాతావరణం నెలకొంది. ఉదయం నుంచే స్టేడియానికి చేరుకున్న తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఉన్నతాధికారులు, వివిధ విభాగాల కోచులు, కార్యాలయ సిబ్బంది, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్రీడా సంఘాల ప్రతినిధులు, సీనియర్%-%జూనియర్ క్రీడాకారులు, క్రీడాభిమానులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డి చేసిన సేవలను గుర్తుచేస్తూ, తెలంగాణలో క్రీడలకు లభిస్తున్న ప్రోత్సాహం, అంతర్జాతీయ స్థాయి సదుపాయాల అభివృద్ధి, క్రీడాకారులకు అవకాశాల విస్తరణపై పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి కేవలం పరిపాలనకే పరిమితం కాకుండా, క్రీడాకారుల సమస్యలను ప్రత్యక్షంగా విని పరిష్కార మార్గాలు చూపిన నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని అధికారులు పేర్కొన్నారు. క్రీడాకారులకు మౌలిక సదుపాయాలు, శిక్షణ, ఆహారం, వసతి వంటి అంశాలపై స్పష్టమైన విధానాలతో ముందుకు వెళ్లడమే లక్ష్యంగా ఆయన తీసుకుంటున్న నిర్ణయాల వల్ల రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థకు కొత్త దిశ లభించిందని కోచులు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర స్థాయిలోనే కాక జాతీయ, అంతర్జాతీయ వేదిక లపై తెలంగాణ ప్రతిభను చాటేలా క్రీడాకారులను తీర్చిదిద్దే కార్యాచరణ రూపుదిద్దుకుంటుం దని క్రీడా సంఘాల ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడ లను కేవలం పోటీలుగా కాకు ండా యువత భవిష్యత్తు నిర్మాణా నికి కీలక సాధనంగా భావిస్తూ తీసుకుంటున్న ఆయన దృక్పథమే తెలంగాణను దేశంలో క్రీడా హబ్‌గా మార్చే దిశగా దోహదపడుతోందని క్రీడాభిమానులు తెలిపారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రభుత్వం అందిస్తున్న మద్దతు, అధికారుల సమన్వయం, కోచుల కృషి, క్రీడాకారుల అంకితభావంతో తెలంగాణ క్రీడలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం తన బాధ్యతగా పేర్కొన్నారు. వ్యక్తిగత వేడుకగా కాకుండా క్రీడా రంగం పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటించే సందర్భంగా ఈ జన్మదినాన్ని భావిస్తున్నానని అన్నారు. మొత్తం మీద ఎల్బీ స్టేడియం వేదికగా జరిగిన ఈ కార్యక్రమం, తెలంగాణ క్రీడా రంగం పట్ల ఉన్న విశ్వాసం, ఐక్యత, భవిష్యత్‌పై ఆశలను స్పష్టంగా ప్రతిబింబించిందని క్రీడా వర్గాలు పేర్కొన్నాయి.

# బిజినెస్ పేరుతో మోసం

**- వ్యాపారం చేద్దామని మగవాళ్ళను ట్రాప్ చేసిన మహిళ అరెస్ట్**





హయత్ నగర్, మేజర్ న్యూస్: బిజినెస్ పేరుతో మగవాళ్ళను ట్రాప్ చేసి, సన్నిహితంగా ఉన్నప్పుడు వీడియోలు తీసి బెదిరింపులకు పాల్పడుతున్న మహి ళను హయత్నగర్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరా ల ప్రకారం.. గన్నపురెడ్డి కవిత అలియాస్ కవితా రెడ్డి బోటిక్ వ్యాపారం చేస్తూ నాగోల్ లలిత నగర్ లో నివాసం ఉంటుంది. తాను బంగారు వ్యాపారం చేస్తున్నానని తన బంగారు వ్యాపారానికి పెట్టుబడికి డబ్బులు ఇస్తే మరల ఎక్కువ మొత్తంలో తిరిగి ఇస్తానని వినోద్ వ్యక్తి వద్ద డబ్బులు తీసుకొని నమ్మి ంచి మోసం చేయగా, గురువారం హయత్ నగర్ పోలీసులు ఆమె ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. కవితా రెడ్డి పై నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు కేసులు, వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు, ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు, సరూర్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు మోసాలకు సంబంధించి నమోదు అయినట్లు పోలీసులు తెలిపారు.

# వైభవంగా శ్రీ దత్త జయంతి వేడుకలు



నల్లకుంట, మేజర్ న్యూస్: శివం రోడ్ లోని శ్రీ షిర్డీ సాయిబాబా సంస్థాన్ దేవాలయం లో గురువారం శ్రీ దత్త జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు.ఉదయం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిపారు.సాయంత్రం పల్లకీ సేవ కన్నుల పండువగా జరిగింది.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కార్పోరేటర్ బర్త్ డే వేడుకలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి తన పుట్టినరోజున అందుబాటులో ఉండనని చెప్పడంతో గురువారం అభిమానులు, కార్యకర్తలు ముందస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు అభిమానులు ఆయనకు పలు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బీజేవైఎం ఎల్బీనగర్ కో కన్వీనర్ పొట్లపల్లి సాయిరాం గౌడ్, భీమనపల్లి సిద్దు, చంద్రశేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

▶▶ మోసం చేసిన పార్టీలకు బుద్ధి చెబుతాం ▶▶ బీసీలు సర్పంచ్ సీట్లను అత్యధికంగా కైవస%శీ% చేసుకోవాలి ▶▶ పార్టీ పరంగా ఇస్తామన్న పార్టీలు ఇప్పుడు ఎవరు నోరు మెదపడం లేదు ▶▶ గల్లీ నుండి ఢిల్లీ దాకా బీసీలను మోసగిస్తున్న కాంగ్రెస్ ▶▶ జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి



హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : బీసీలను మోసం చేసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే ప్రస్తుతం జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి బీసీల రాజకీయ చైతన్యాన్ని చాటి చెప్పాలని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్రంలోని బీసీలకు పిలుపునిచ్చారు . గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 15,16 వ తేదీలలో చేపట్టబోయే పార్లమెంట్ ముట్టడి వాల్ పోస్టర్ ను బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, కో చైర్మన్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి,బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ ఏ కులాల అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం బాగయ్య, సంచార జాతుల సంఘం అధ్యక్షులు కే వీరస్వామి లతో కలిసి జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ చట్టబద్ధంగా 42% రిజర్వేషన్లు ఇవ్వలేమని, పార్టీపరంగా 60 శాతం ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ మొన్న గాంధీభవంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో గానీ, మక్తల్, కొత్తగూడెం, హుస్నాబాద్ లలో జరిగిన బహిరంగ సభలో గానీ సీఎం రేవంత్ రెడ్డి గానీ, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు ఆ మాటే మాట్లాడడం లేదని, బీసీలను మోసగించడానికి 60 శాతం అంటూ డ్రామాలాడాలని ఆయన మండిపడ్డారు .ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న ఢిల్లీ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన సందర్భంలో 42% బీసీ రిజర్వేషన్ల గురించి ప్రధానితో చర్చించకపోవడం బీసీలను నయవంచనకు గురిచేయడం కాద.. అని ఆయన ప్రశ్నించారు .కనీసం తమ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ నీ కలిసిన సందర్భంలో బీసీ రిజర్వేషన్ల బిల్లుపై పార్లమెంటు స్తంభింపజేసి కేంద్రం పై ఒత్తిడి పెంచాలని, నడుస్తున్నందున పార్లమెంట్లో కార్యాచరణ పై ఎందుకు చర్చించలేదు బీసీ సమాజానికి సీఎం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు

అడగాల్సిన కాంగ్రెస్ అడగడం లేదని, చేయాల్సిన బిజెపి బీసీ రిజర్వేషన్ల బిల్లు ను తొక్కిపెడుతుందని, బీసీలను నమ్మించి మోసం చేయడంలో బిజెపి కాంగ్రెస్ దొందు దొందేనని, వారి అబద్ధాలకు ఎన్ని అవార్డులు ఇచ్చిన సరిపోవని ఆయన ఎద్దేవ చేశారు.

42% బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 5380 సర్పంచ్ స్థానాలు దక్కేవని, బీసీ రిజర్వేషన్లను 17 శాతం కు తగ్గించి మోసం చేశారని, రాజకీయ పార్టీలు బీసీలకు చేసిన మోసానికి బుద్ధి చెప్పాలంటే రాష్ట్రంలోని జనరల్ స్థానాలలో నిలబడిన బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి సర్పంచ్ ఎన్నికలలో బీసీల సత్తాను చాటి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు . బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ఆమోదించాలని ఈనెల 15వ తేదీన ఢిల్లీలో పార్లమెంటును ముట్టడించడానికి తెలంగాణ నుండి పార్టీలకతీతంగా వేలాదిమంది ఢిల్లీకి తరలి రావాలని, 16వ తేదీన ఢిల్లీలో జరిగే అఖిలపక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నేతలు జిల్లాల నరసింహ, కౌలే జగన్నాథం, జాజుల లింగ గౌడ్, ఈడిగ శ్రీనివాస్ గౌడ్, తారకేశ్వరి, సంధ్యారాణి, శ్యామల, నరసింహ చారి, గూడూరు భాస్కర్ మేరు, బ్రహ్మచారి, ఉదయ్ నేత, ఇంద్రమ్ రజక, బండి గారి రాజు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కళల పరిరక్షణ మన బాధ్యత కావాలి...

**తెలంగాణా హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్.**



సోమాజిగూడ/మేజర్ న్యూస్:మన చేనేత కళలను మనం పరిరక్షించుకోవాలని, భారతీయ సంస్కృతిలో చేనేత వృత్తులు ప్రధాన భూమిక పోషిస్తాయని తెలంగాణా హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ అన్నారు. గురువారం శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట ఏర్పాటుచేసిన సిల్క్ ఎగ్జిబిషన్ ను ఆమె ప్రారంభించారు. ఇండియన్ సిల్క్ గ్యాలరీలోని చీరలు కళాత్మక నైపుణ్యానికి, నాణ్యమైన పట్టు ఉత్పత్తులకు వేదికగా నిలుస్తాయని అన్నారు. దేశంలో 14 రాష్ట్రాలకు చెందిన చేనేతకళాకారుల ఉత్పత్తులను తిలకించి వారిని అభినందించారు. ఇక్కడి చీరలు మహిళలకు ఆకట్టుకుంటాయని, చేనేతకారులకు ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలని, ఇండియన్ సిల్యాలరీలో చీరలను మహిళలు సందర్శించి చేనేతకారుల పనితీరును తిలకించాలని కోరారు. దేశంలోని అన్నిప్రాంతాల చేనేతకారులకు ఒకచోట చేర్చి వారి ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అందిస్తున్న నిర్వాహకులు శ్రీనివాసరావు, వినయ్ కుమార్ లను ప్రశంశించారు. రానున్న క్రిస్మస్, సంక్రాంతి, పలు శుభకార్యాలకు అనువుగా పోచంపల్లి, మదనపల్లి, గద్వాల, వెంకటగిరి, చెందేరి, ఇక్కత్, బెనారస్, కొలకతాతో పాటు పలు నగరాలకు చెందిన విభిన్నమైన, అరుదైన చీరలను స్టాల్స్లో ఏర్పాటుచేశామన్నారు. మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ సహకారంతో చేనేతకారుల ఉత్పత్తులను ఈ ఎగ్జిబిషన్ లో 80 స్టాల్స్ వినియోగదారులకు ఈనెల 10వరకూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## ఆత్మీయురాలిని కోల్పోయిన సాహితీ లోకం

**సుధా దేవి సంస్మరణ సభలో ప్రముఖ సినీ నటుడు రాజేంద్రప్రసాద్**



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 4 : అపార అనుభవం సామాజిక అవగాహనతో రచనలు చేసిన సుధాదేవి ఇంత త్వరగా కన్నుమూయడం ఊహించని విషాదమని ప్రముఖ సినీ నటుడు రాజేంద్ర ప్రసాద్ అన్నారు. సాహితీ లోకం ఆత్మీయురాలును కోల్పోయిందని ఆయన అవేదన వ్యక్తం చేశారు. ఇటీవల మృతి చెందిన ప్రముఖ రచయిత్రి డాక్టర్ తెన్నేటి సుధదేవి సంస్మరణ సభ రాఘవేంద్ర స్వామి మఠంలోని ఆడిటోరియంలో కుటుంబ సభ్యులు వంశీ రామరాజు వంశీధర్, వంశీ కృష్ణ గాయకులు వైఎస్ రామకృష్ణ తదితరులు నిర్వహణలో నిర్వహించారు. సంస్మరణ సభలో రాజేంద్ర ప్రసాద్ పాల్గొని సుధాదేవి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో అప్యాయంగా పలకరించే సుధాదేవి తనకు అమ్మ వంటిదన్నారు. ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ.. వంశీ సంస్థ ఇంటర్నేషనల్ స్థాయిలో గుర్తింపు పొందేందుకు రామరాజుకి భార్యగా సుధాదేవి చేదోడు వాడోడుగా నిలిచారని చెప్పారు. ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం మాట్లాడుతూ తెలుగు అకాడమీ ఉప సంచాలకులుగా సుధాదేవి అనేక తరగతుల పాఠ్య పుస్తకాలు రూప కల్పనలో భాగస్వామీగా ఉన్నారని తెలిపారు త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి మాట్లాడుతూ..సుధాదేవి పేరిట ప్రతి ఏటా ప్రముఖ రచయిత్రికి అవార్డ్ ఇవ్వాలని సూచించారు. ఇట్లా సంస్థ అధ్యక్షడు ధర్మా రావు మాట్లాడుతూ.. సుధా దేవి తెలంగాణ కి చెందిన గొప్ప రచయిత్రి అని కొని యాడారు. కళ పత్రిక సంపాదకుడు రఫీ మాట్లాడుతూ.. సుధాదేవి ఆఆత్మీయ వ్యక్తిత్వాన్ని ఆమె కథలులో ప్రతిఫలిస్తుందని వివరించారు. సంఖ్య శాస్త్ర వేత్త దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ సుధాదేవి తన రచనలతో చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు. కిన్నెర సంస్థ రఘురాం , అభినందన సంస్థ భవాని, జివిఆర్ ఆరాధన సంస్థ రాఘవ రెడ్డి, సాహితీ కిరణం సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు, కవి పెద్దూరి వెంకట దాసు, రచయిత్రి రాజ్య శ్రీ, సినీ నిర్మాత రామ సత్య నారాయణ, ప్రచురణ సంస్థ జ్యోతి వల్ల భోజ్యుల, పలువురు గాయనీ,గాయకులు రచయితలు పాల్గొని సుధాదేవి తో తమకు ఉన్న అను బంధం గుర్తు చేసుకున్నారు శాసన సభ పూర్వ సభాపతి సిరికొండ మధు సూద నాచారి డాక్టర్ వకుళభరణం కృష్ణ మోహన్ రావు గజల్ శ్రీనివాస్ నివాళి అర్పించారు. ఈ సందర్భం గా సుధాదేవి మృతికి ముందు ప్రచురణ కోసం ఇచ్చిన తన కథల సంపుటి 2వ భాగం పుస్తకాన్ని రాజేంద్ర ప్రసాద్ రేలంగి నరసింహారావు వంశీ రామరాజు ప్రముఖులతో కలసి ఆవిష్కరించారు.

## మాజీ ముఖ్యమంత్రి రోశయ్య సేవలు ఎంతో చిరస్మరణీయం-జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలని



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కె. రోశయ్య వర్ధంతిని పురస్కరించుకుని గురువారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు కదిరవన్ పలని,జి. ముకుందరెడ్డిలుకల్సి ప్రత్యేకంగా కె.రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య తెలుగు ప్రజలకు అందించిన విశిష్టమైన సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## షిర్డీ సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మధిర సత్యనారాయణ



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః శ్రీదత్త జయంతిని పురస్కరించుకుని గురువారం నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ ప్రత్యేకంగా శ్రీషిర్డీ సాయిబాబా దేవాలయంలో సందర్శించి, శ్రీషిర్డీ సాయిబాబాకు సాష్టాంగ ప్రణామంచేసి, హారతి ఇచ్చి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పార్థివాడ బస్తీల్లో కార్పొరేటర్ పావని పర్యటన..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధీనగర్ డివిజన్ లోని బస్తీల్లో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా చిక్కడపల్లి లోని వివేక్ నగర్ మరియు పార్థివాడ బస్తీల్లో గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ ఇంజనీరింగ్ మరియు వాటర్ వర్క్స్ అధికారులతోలి కలిసి విస్తృతంగా పర్యటించారు.స్థానిక బస్తీ వాసులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.వివేక్ నగర్ బస్తీ, పార్థివాడ బస్తిలోని మహిళలు స్థానికుల విజ్ఞప్తి మేరకు నూతన సిసి రోడ్డు నిర్మాణం పనులను త్వరలో ప్రారంభిస్తామని అన్నారు అలాగే డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరిచే క్రమబద్ధీకరణ పనులు కూడా వెంటనే చేపట్టేందుకు వాటర్ వర్క్స్ అధికారులకు ఆదేశించారు.డివిజన్ లోని అన్ని బస్తీల్లో ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా,గాంధీనగర్ డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళుతున్నట్టు కార్పొరేటర్ తెలిపారు)ఈ పర్యటనలోబిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ఎ.వినయ్ కుమార్ అసిస్టెంట్ ఇంజనీర్ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్,వాటర్ వర్క్స్ ఏరియా ఇన్స్పెక్టర్ శంకర్,వారి సిబ్బంది,బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, దామోదర్, శ్రీకాంత్,పి.నర్సింగ్ రావు, మహమూద్,సురేష్ రాజు,ఆనంద్ రావు, సత్యేందర్, నీరజ్,జ్ఞానేశ్వర్, మరియు బస్తీ నాయకులు,చెనయ్య,రాజు, సురేష్‌బాబు, వెంకటేష్,నాని,సాయి, అరుణమ్మ, సత్యమ్మ,వసంత, కమలమ్మ, లావణ్య, మరియు స్థానికులులి పాల్గొన్నారు.

# వృత్తి పట్ల అంకితభావమే చిరకాల గుర్తింపు

● ఎస్కీ అభివృద్ధిలో డాక్టర్ రాజేశ్వరి సేవలు మరువలేనివి ● ఎస్కీలో డాక్టర్ రాజేశ్వరిని సన్మానిస్తున్న డైరెక్టర్ రామేశ్వర రావు







హైదరాబాద్మేజర్ న్యూస్( సిటీ ప్రతినిధి): ఉద్యోగ విరమణ అనేది అనివార్యమైన ప్రక్రియ అని, అయితే వృత్తిలో ఉన్నప్పుడు మనం చేసే మంచి పనులే డిపార్ట్మెంట్తో పాటు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర రావు అన్నారు. ఎస్కీలో సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన డాక్టర్ ఎస్. రాజేశ్వరిని గురువారం సంస్థ ఆవరణలో ఘనంగా సన్మానించారు.?ఈ సందర్భంగా జరిగిన వీడ్కోలు సమావేశంలో డైరెక్టర్ మాట్లాడుతూ.. మూడు మాస్టర్ డిగ్రీలు, జేఎన్టీయూహెచ్ నుంచి డాక్టరేట్ పొందిన రాజేశ్వరి విద్యాడైమెట్రిక్స్లో తనదైన ముద్ర వేశారన్నారు. ఎస్కీ హెచ్.ఆర్ మాన్యువల్ రూపకల్పనలో, వెబ్సైట్ నిర్వహణలో ఆమె కీలక పాత్ర పోషించారని కొనియాడారు.

**37 ఏళ్ల ప్రస్థానం..** స్కూల్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. అశోక్ మాట్లాడుతూ.. 1988లో ప్రోగ్రాం ఆఫీస ర్గా ప్రస్థానం ప్రారంభించిన రాజేశ్వరి, అకడమిక్ కో-ఆర్డినేటర్గా, అధ్యా పకు రాలిగా ఎదిగారన్నారు. ఎస్కీకి ప్రతిష్టాత్మక గోల్డెన్ పీకాక్, ఎన్విరాన్మెం ట్ అవార్డులు రావడంలో ఆమె కృషి ఎంతో ఉందని కాలేజ్ చీఫ్ ఎస్. లక్ష్మీకాంత రావు, డాక్టర్ పి. రాజా రావు గుర్తుచేశారు.?తన 37 ఏళ్ల సర్వీసులో ఎస్కీ కంప్యూటర్లు లేని దశ నుంచి నేటి ఆధునిక డిజిటల్ దశ వరకు ఎదిగిన తీరును చూశానని, ఈ ప్రయాణంలో సహకరించిన అందరికీ డాక్టర్ రాజేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు విభాగాధిపతులు, ఫ్యాకల్టీ, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేసియా అందజేత

### బాధితులకు చెక్కులను అందజేసిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి




హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి ):వివిధ కారణాలతో మృతిచెందిన ముగ్గురు జీహెచ్ఎంసీ వర్కర్ల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ .2 లక్షల చొప్పున ఎక్స్ గ్రేసియా చెక్కను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లోని తన కార్యాలయంలో గురువారం అందజేశారు.జీహెచ్ఎంసీ వర్కర్ లుగా పనిచేస్తూ ఇటివలే షేక్ కరీం తన కుమారుడు షేక్ సహీల్ తో హుడా పార్క్ లో క్లీనింగ్ పనిచేస్తున్న సమయంలో మరణించారు.అవుట్ సోర్సింగ్ శానిటరీ వర్కర్ సామ పార్వతమ్మ రోడ్డు ప్రమాదానికి గురై మరణించారు.ఈ ముగ్గురికి రూ.6 లక్షల ఎక్స్ గ్రేసియా చెక్కను మేయర్ అడజేశారు.వారి యోగక్షేమాలను మేయర్ అడిగి తెలుసుకున్నారు.

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ దత్తాత్రేయ జయంతి వేడుకలు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : నేతాజీనగర్లోని శ్రీసాయి బృందావన క్షేత్రంలో శ్రీ దత్తాత్రేయ జయంతి వేడుకలు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ పండితులు పూర్ణకుంభంతో కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, యువజన నాయకులు అనిరుధ్ యాదవ్లకు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.దత్త జయంతి కార్యక్రమంలో భాగంగా అభిషేకాలు, గణపతి, నవగ్రహ, రుద్ర హెూమం వైభవంగా జరుగగా, భక్తుల కోసం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ౕ% "అత్రి మహర్షికి జన్మించిన దత్తాత్రేయుడు బాల్యం నుంచే అపారమైన జ్ఞానాన్ని కలిగి ఉన్న మహెూన్నత గురువు. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడు భావించే గురు దేవుని



ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ పండితులు రాఘవేంద్ర శర్మ, రాష్ట్ర యువజన నాయకులు రాగం అభిషేక్ యాదవ్, రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు భేరిరాంచందర్ యాదవ్, స్వరూప,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శబరిమల పవిత్ర 18 మెట్లు దైవ సాక్షాత్కారానికి మార్గం : మన్నే రాజు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : శబరిమల పవిత్ర 18 మెట్లు దైవ సాక్షాత్కారానికి మార్గం చూపుతాయని, ఆధ్యాత్మికంగా పురోగతి సాధించాలంటే భక్తుడు ఈ ఇంద్రియాలను నియంత్రించి అధిగమించాలని మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు అన్నారు. గురువారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం సాయిబాబా నగర్ కృషి కాలనీ శ్రీనివాసరావు కన్నె స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మహా పడిపూజ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయభాస్కర్ రెడ్డి, సత్తి రెడ్డి, గురువా రెడ్డి, గోపాల్ ముదిరాజ్, దుర్గా రెడ్డి, ముత్యాలు, ప్రభాకర్, రాజు, సంతు, అధిక సంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా ఘంటసాల జయంతి వేడుకలు

### అన్నమాచార్య కళాసమితి ఫౌండేషన్ అధ్యక్షురాలు జి.సుమలత నిర్వహణలో సంగీత నృత్య నీరాజనం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 4 : ఘంటసాల జయంతి సందర్భంగా శౌర్య మ్యూజిక్ అండ్ ఎంటర్టైన్మెంట్ స్నేహ హసంతి సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ సినీ దర్శకులు, రచయిత, నటుడు, బాబ్జీ నిర్వహణలో అన్నమాచార్య కళాసమితి ఫౌండేషన్ ప్రెసిడెంట్ జి.సుమలత స్టూడెంట్స్ అచ్యుత, శ్రేష్ట, విశ్వ, వైభవి, కౌముది, సత్యదేవ్, స్మరణ్, సంతోష్, దుర్గాప్రసాద్, ప్రతాప్ భార్గవ, జగన్మో హన్, రాంబాబు, నీరజ, అపర్ణ, గాయత్రి గాయకులు రమాదేవి ఓం మ్యూజిక్ డాన్స్ అకాడమీ చిన్నారులు హిమబిందు, శివాని, యశశ్రీ, గుణశ్రీ, రుషిక, అన్విక చిన్నారుల నృత్యలతో కన్నుల పండుగగా జయంతి వేడుకలను నిర్వహి ంచారు. కార్యక్రమంలో కళ్యాణ్, సంతోషీ, తదితర గాయని గాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్ పాఠశాలల సాహిత్య పోటీలు




కొంపల్లి మేజర్ న్యూస్ :గీతం గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ టి.శ్రీనివాసరావు సమక్షంలో గురువారం గీతం గ్రూప్ ఆఫ్ స్కూల్స్, గీతం గ్లోబల్ స్కూల్ భద్ర సాయి నగర్లో వివిధ పాఠశాలల ఘనంగా అంతర్ పాఠశాలల సాహిత్య పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కె. నాయుడు, సిహెచ్. విశిష్ట అతిథిగా సుభాష్ నగర్ బోధి వృక్ష పాఠశాల డైరెక్టర్ మహేందర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో సాహిత్య ఆసక్తిని పెంచి, వారి రచనా నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా

ఆసక్తి గల అభ్యర్థులు

సిటీ ఇన్చార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్

9494662279

నంబర్ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

## 'దక్షిణ మూర్తి అయ్యప్ప సేవా సమితి - భక్త మండలి'

# మహా పడిపూజ మహోత్సవం



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: స్వామి అయ్యప్ప.. శరణం అయ్యప్ప.. అంటూ కరిమళవాసుడు అయ్యప్ప స్వామిని కొలుస్తూ బుధవారం బాలానగర్ పరధిలోని అంబికా కాలనీ లో అయ్యప్ప మండల 36వ మహాపడి పూజా మహోత్సవం అల్లంశెట్టి లక్ష్మీనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమం బుధవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. దక్షిణ మూర్తి అయ్యప్ప సేవ సమితి - భక్త మండలి' సేవాసమాజం ఆధ్వర్యంలో కేరళ సంప్రదాయ పద్ధతిలో మహా పడిపూజ కన్నుల పండుగగా లక్ష్మీనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగింది. హర హర సుతన.. స్వామియే శరణం.. ఆయప్ప శరణం అంటూ అయ్యప్ప స్వామి శరణు గోషతో అంబికా కలని పురవీధులు మారుమోగాయి. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి 300 మందికిపైగా అయ్యప్ప భక్తులు హాజరై శబరిమల అయ్యప్ప స్వామిని ఘనంగా పరిపూర్ణానందంతో పూజించి దైవ ప్రసాదాలు అందుకున్నారు. భక్త మండలి అధ్వర్యంలో స్వాములకు, భక్తులకు అల్పాహార బిక్షను ఏర్పాటు చేశారు.అనంతరం లక్ష్మీనారాయణ గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కృపా కటాక్షాల తో మీరు,మీ కుటుంబ సభ్యులందరూ కుడా ఆయురారోగ్యాలు తో పాటు సుఖ సంతోషాలతో, సిరి సంపదలు సిద్దించాలని అందరికీ దేవ దేవుడు అయినటువంటి పరమశివుడిని వెడుక్కొన్నట్లు తెలియజేశారు.

# హెచ్.ఐ.ఎల్.టి.పి పేరుతో భూదందాకు తెరలేపారు

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



కొంపల్లి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్.ఐ.ఎల్.టి.పి (హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫార్మేషన్ పాలసీ) పేరుతో 5 లక్షల కోట్ల రూపాయల భారీ భూ కుంభకోణానికి పాల్పడుతోందని గురువారం ఈ కుట్రపై బిఆర్ఎస్ పార్టీ పోరుబాట చేపట్టారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిధిగా హాజరై సీఎం రేవంత్ రెడ్డి తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కేటీఆర్ తో పాటుగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, పార్లమెంటరీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డిలు పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నిర్ణయాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకప్పుడు ప్రభుత్వాలు ప్రజలకు, పరిశ్రమల కోసం, ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారని అన్నారు. పరిశ్రమలు వద్దంటూ, అపార్ట్‌మెంట్లు, విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు కట్టుకోమని పారిశ్రామిక భూములను ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చెబుతున్నట్లు అవి ప్రైవేట్ వ్యక్తుల భూములు కావని, ప్రైవేట్ వ్యక్తులకు ప్రజల కోసం ప్రభుత్వం ఇచ్చిన భూములని, కేవలం పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలన్న నిబంధనలతోనే ఆ భూములను ఇవ్వడం జరిగిందన్నారు. మార్కెట్‌లో గజం ధర లక్షన్నర రూపాయలు పలుకుతుంటే, ప్రభుత్వం కేవలం 4,000 రూపాయలకే ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్తోందని విమర్శించారు. హైదరాబాద్ నగరంలో పేదలకు ఇండ్లకు, పాఠశాలలకు, ఆసుపత్రులకు, చివరికి స్మశానాలకు కూడా స్థలం లేదు కానీ ప్రైవేట్ వ్యక్తులకు 9,300 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పనంగా ఇస్తామంటోందన్నారు. హైదరాబాద్‌లో స్థలం లేదని చెప్పి ఇప్పటిదాకా ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా కాంగ్రెస్ కట్టలేదు కదా, ఈ 9,300 ఎకరాల భూములను తిరిగి వెనక్కి తీసుకొని అక్కడ ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్కూల్స్, ఆసుపత్రులు కట్టాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ కుంభకోణాన్ని ప్రజలకు వివరించేందుకే ఈరోజు పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తున్నామని అన్నారు. ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్న భూముల ధర నిర్ధారణ, దాని వెనుక ఉన్న అసలు నిజాలు నిగ్గుతేల్చాలన్న ఉద్దేశంతోనే ఈ పర్యటనలు చేస్తున్నామని అన్నారు. ఈ అంశాన్ని ఇక్కడితో మా పార్టీ వదిలిపెట్టదని, హిల్ట్ పాలసీ కుంభకోణంపైన త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, నగరంలో కాలనీలలో ప్రజలకు ఈ అంశంపై రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ముందుకు పోతామన్నారు. ఈ పాలసీని వెనక్కి తీసుకొని, లక్షల కోట్ల విలువైవ ప్రజల భూమిని కాపాడే దాకా మా పోరాటం కొనసాగుతుందని అన్నారు. అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని, మా ప్రభుత్వం రాగానే ఈ పాలసీని రద్దు చేసి అవసరమైతే ఇందుకోసం ఒక చట్టాన్ని తీసుకువస్తామని అన్నారు. ఈరోజు రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగస్వాములు కావద్దని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేస్తున్నామని, ఎవరైనా అత్యాశకు వెళ్లి ప్రభుత్వానికి డబ్బులు కడితే, అటు పారిశ్రామిక భూములతో పాటు డబ్బులు కూడా పోతాయన్న విషయాన్ని గుర్తుంచుకోవలన్నారు. జీడిమెట్ల ప్రాంతంలో మార్కెట్ ధర గజానికి కనీసం లక్ష రూపాయలు ఉంది. కానీ ప్రభుత్వం మాత్రం కేవలం 4,000 రూపాయలకే పూర్తిగా భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడతామని చెబుతోందన్నారు. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ పేరుతో ఫార్మాసిటీ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడని, రేవంత్ రెడ్డికి తెలిసింది కేవలం రియల్ ఎస్టేట్ దందా మాత్రమేనని, అందుకే అక్కడ ఫార్మాసిటీలోనూ, ఇక్కడ పారిశ్రామిక భూముల్లోనూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సైబరాబాద్ పోలీస్ అధికారిక ఆన్‌లైన్ పోర్టల్ సేవలు పునఃప్రారంభం

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీసుల అధికారిక వెబ్‌సైట్ ప్రజలకు అందుబాటులో ఉందని సైబరాబాద్ ఎస్బీ %ద% ఇన్‌ఛార్జ్ సైబర్ క్రైమ్స్ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర తెలిపారు.నవంబర్ 15, 2025 నుంచి వెబ్ సైట్ మెయింటెనెన్స్, అప్‌గ్రేడ్ పనుల కారణంగా తాత్కాలికంగా అందుబాటులో లేదన్నారు. అత్యవసర సాంకేతిక నిర్వహణ, భద్రతను పెంచేందుకు చేపట్టిన పనుల కారణంగా వెబ్ సైట్ డౌన్‌టైమ్ జరిగిందని ఆయన తెలిపారు.ప్రస్తుతానికి www.cyber-abadpolice.gov.in% పోలీస్ వెబ్ సైట్ పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉందన్నారు.ప్రజలు సమాచారం, వివిధ సేవలు కోసం సైబరాబాద్ పోలీసుల అధికారిక వెబ్‌సైట్‌ను ఇకపై యథావిధిగా వినియోగించుకోవచ్చని డీసీపీ సూచించారు.

## బోర్ వెల్ పనులు ప్రారంభించిన కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్కాజిగిరి బొడ్రా యి వద్ద పది లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న బోరు వెల్, గ్రీనరీ డెవలప్మెంట్ పనులను గురువారం కార్పొరేటర్ శ్రవణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పచ్చద నం అభివృద్ధికి తాను ఎంతో ప్రాధాన్యత ఇచ్చానని తెలిపారు. డివిజన్ పరిధిలో అనేక ప్రభుత్వ భూములను ఓల్డ్ మల్కాజ్గిరి, హనుమాన్ వ్యాయామశాల, నరసింహ రెడ్డి నగర్, ఆర్. కె నగర్, ఏల్. బి నగర్, విష్ణుపురి, భ్రమరాంబికానగర్,భగత్ సింగ్ నగర్ లలో ప్రభుత్వ భూములను కాపాడి పార్కులు, పిల్లల ఆటస్థలాలు, బస్తి దావాఖానాలుగా మార్చామని, వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలేదన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ మేనేజర్ మహేశ్వరి, రవీందర్ బస్తివాసులు రామకృష్ణ, జైకృష్ణ, మహమ్మద్, శంకర్, లింగమూర్తి, గణేష్, నాని, రామ్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థికి విద్యా సామాగ్రి అందజేత



కొంపల్లి మేజర్ న్యూస్ : సిద్దిపేట్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థి జర్పుల పవన్ కు గురువారం హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోడామేస్త్రికి చెందిన దీపాస్ డెంటల్ కేర్ డా. దీప మేడిపల్లి రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. అందులో భాగంగానే రూ.7000 విలువగల విద్యా సామగ్రితో పాటు రూ.3,000 నగదును డా.దీప చేతుల మీదుగా అందించినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా చెందిన జర్పుల పవన్ తల్లిదండ్రులు కూలి పని చేసుకుంటూ నీట్ కోచింగ్ తీసుకోకుండానే ఇంటిదగ్గర ప్రిపరేషన్ అయి, ఈ సారి విడుదలైన నీట్ లో 436 మార్కులు సాధించి సిద్దిపేట్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ లో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం అడ్మిషన్ అవడం జరిగిం దన్నారు. ఆ అబ్బాయికి దాతల సహకారంతో ట్రస్టు ద్వారా స్టడీ మెటీరి యల్, చెతాస్కోప్, రూ.3000 నగదు అందించడం జరిగిందన్నారు. విద్యార్థి కుటుంబ సభ్యులు దాత మేడిపల్లి దీపకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మచ్చ బాలకృష్ణ, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

## విద్యా కమిటీ చైర్మన్ మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ ఐలయ్య గౌడ్



కొంపల్లి మేజర్ న్యూస్ : విద్యాభివృద్ధికి సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని విద్యా కమిటీ చైర్మన్ మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ ఐలయ్య గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జగద్గిరిగుట్ట మగ్గం నగర్ లో 2004-05 యందు ఏడవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అందరూ కలుసుకున్నారు. ఈ సందర్భంగా గతంలో చదువుకున్న పాఠశాలకు తమ వంతుగా అన్ని తరగతి గదులకు పెయింటింగ్ వేయించుటకు నిర్ణయించుకుని పాఠశాలకు రంగులు, 150 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పెన్సిల్ ఎరాజర్ లను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ ఐలయ్య గౌడ్ చేతుల మీదుగా ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో విద్యకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రవీణ్, మధు, డేవిడ్, సాయి, నాగేష్, జ్యోతి, రజిత, జానకి, మాయ, ఉపాధ్యాయులు మహిపాల్, చంద్రకళ, బ్లెస్సి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్ప దీక్ష మతసామరస్యానికి ప్రతీక : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : అయ్యప్ప దీక్ష మతసామరస్యానికి ప్రతీక అని, కులం, మతం చిన్న, పెద్దా తేడా లేకుండా ప్రతి వ్యక్తిని దైవ స్వరూపంగా భావించడమే దీక్ష పరమార్థమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ గ్రామంలో అయ్యప్ప స్వామి ఆలయ 7వ వార్షికోత్సవ వేడుకల్లో అయ్యప్ప స్వాములు వారు ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం, పూజా కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ విష్ణు వర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళలకు కుట్టు మిషన్లు ఇవ్వండి

## మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌కు కాంగ్రెస్ నేతల విజ్ఞప్తి



చార్మినార్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనా లో భాగంగా ఎంతో ప్రతిష్టగా ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి కుట్టు మెషిన్ ల పంపకం నిరుపేద్ద మహిళలకు స్వయం ఉపాధికి ఒక్క వరం గా మారిందని పాతబస్తీ కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లా లో ఇంకా చాలా మంది మహిళలకు ఈ కుట్టు మెషిన్ ఇవ్వాలని ఈ రోజు బహదూర్పుర, చార్మినార్, యకతపురా నియోజకవర్గాల కాంగ్రెస్ ఇంచార్జిలు పులిపాటి రాజేష్ కుమార్, ముజీబ్ ఉల్లాహ్ షరీఫ్, రవి రాజ్ లు రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లాహ్ కొత్వల్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. తొందర్లోనే అర్హులైన ప్రతి పేద మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున కార్పొరేషన్ కొట్టు మెషిన్లు అందిస్తామని చైర్మన్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ సమావేశం లో కాంగ్రెస్ నాయకులు మీరు మహమ్మద్ అలీ, నజీర్ ఖాన్, హమీద్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మహా పడిపూజ మహోత్సవం



కొంపల్లి మేజర్ న్యూస్ : ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నివాసంలో గురువారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. మల్లేష్ యాదవ్ స్వామి 17వ పడిపూజ, చందు యాదవ్ స్వామి 12వ పడిపూజలు నిర్వహించారు. పెద్దపులి ఈశ్వర్ భజన మండలి బృందం ఎంతో భక్తి శ్రద్ధలతో భగవంతుడిని కీర్తించారు. అనంతరం 1000 మంది అయ్యప్ప స్వాములకు అల్పాహారం గావించారు. ఈ పూజ మహోత్సవంలో హితేష్ యాదవ్ కన్య స్వామి, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కుటుంబ సభ్యులు ముద్ద మహేష్ యాదవ్, ముద్దం చంద్రశేఖర్ యాదవ్, ముద్దం సాయి బాబా యాదవ్, ముద్దం మల్లికార్జున్ యాదవ్ మరి కుటుంబ సభ్యులు, బోయిన్పల్లి మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు, బాలనగర్ మాజీ కార్పొరేటర్ నరేంద్ర చారి, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూముసు శ్రవణ్ కుమార్ పటేల్, నరేందర్ గౌడ్, డాక్టర్ రాజేశ్వర రావు, ఫతేనగర్ రాములన్న, కర్రె లావణ్య, కర్రె జంగయ్య, బల్వంత్ రెడ్డి, దండుగుల యాదగిరి, సత్యమూర్తి వేణుగోపాల్ రెడ్డి, ఎజాజ్ బాయ్ ఇర్ఫాన్ బాయ్, హరినాథ్ లలిత, అడ్వకేట్ విజయ్ వేణుగోపాల్ రెడ్డి, గొట్టి శ్రీనివాస్ యాదవ్, గడ్డం నర్సింగరావు, డివిజన్ సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవు

▶▶ మండలంలో అనుమతి లేకుండ మద్యం విక్రయిస్తున్న 9మందిపై కేసులు నమోదు

▶▶ శాంతిభద్రతల నేపథ్యంలో 8 మంది రౌడీ షీటర్లు, గత ఎన్నికల సందర్భంగా కేసులు నమోదుకాబడ్డ 34 మంది తహసిల్దార్ ముందు బైండోవర్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 04): ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలు ఉల్లంఘించేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కడ్తాల్ సి.ఐ గంగాధర్ హెచ్చరించారు. గ్రామపంచాయతి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లుగావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో పోలీసుశాఖ చేపడుతున్న చర్యలను వివరిస్తూ ఎన్నికల కోడ్ అమలును ఉల్లంఘిస్తూ మద్యం విక్రయాలకు పాల్పడుతున్న 9మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 8మంది రౌడీషీటర్లు, గత ఎన్నికల సమయంలో కేసులు నమోదుకాబడ్డ 34మందిని కడ్తాల్ తహసీల్ధార్ ముందు బైండోవర్ చేయడం జరిగిందని వివరించారు. ఒకవేళ బైండోవర్ చేయబడ్డ వారు ఈ ఎన్నికల సమయంతో పాటు రాబోవు 6 నెలల వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినట్లు గుర్తిస్తే వారికి 2లక్షల రూపాయల జరిమానాతో పాటు జైలుకు తరలించడం జరుగుతుందని సి.ఐ గంగాధర్ హెచ్చరించారు. ప్రజలంతా శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకునేందుకు పోలీసుశాఖ పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థులు, గ్రామాల ప్రజలంతా ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించి పోలింగ్ కేంద్రాల్లో అధికారులకు, సిబ్బందికి సహకరించాలని, అల్లర్లు, బెదిరింపులు, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. క్రిమినల్ కేసులున్న విద్యార్థులు, ఉద్యోగార్థులు భవిష్యత్తులో ఉద్యోగావకాశాలు కోల్పోతారని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా, అదనపు బందోబస్తు ఏర్పాటు చేసి భద్రతను మరింత బలపరిచినట్లు సి.ఐ వివరించారు. ఈ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు, అక్రమ మద్యం నిల్వ, రవాణా, ఓటర్లకు మద్యం పంపిణీ వంటి ఎన్నికలకోడ్ ఉల్లంఘనలను అడ్డుకునేందుకు ఎఫ్ఎస్‌టి, ఎస్.ఎస్.టి బృందాలను నియమించడం జరిగిందని చెప్పారు. కడ్తాల్ మండలంలో ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు పోలీసుశాఖకు సహకరించాలని సి.ఐ గంగాధర్ కోరారు.

### కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గెలుపుకోసం కృషి చేయాలి

★మహేశ్వరం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్( డిసెంబర్ 04): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలని మహేశ్వరం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. గురువారం మీర్‌ఖాన్‌పేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్యనాయకులు, మండల, గ్రామ నాయకులు, ఇందిరమ్మ కమిటీలు,బూత్, గ్రామ కమిటీలు, మహిళలతో సమావేశమయ్యారు. బేషజాలకు వెళ్లకుండా ఏకాభిప్రాయంతో కలిసికట్టుగా ఉండి అభ్యర్థులకు గెలిపించుకోవాలని సూచించారు. కెఎల్‌ఆర్‌కు బాచుపల్లిలో కాంగ్రెస్ నాయకులు భారీ స్వాగతం పలికారు.

★నేదునూరు గ్రామానికి చెందిన గడిగె రాములు 18 వ మెట్టు మహాపడి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్, ఆదిభట్ల మున్సిపాలిటీలు ఎల్బీనగర్ జోన్‌కు మార్పు

తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( డిసెంబర్ 04 ) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ జిహెచ్ఎంసి పరిధిలోని చార్మినార్ జోన్ లోకి విలీనం కావడంతో బుధవారం రాత్రి మున్సిపాలిటీకి సంబంధించిన పలు రికార్డులను సర్కిల్ 7 డిప్యూటీ కమీషనర్ మంగ తాయారు స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తుర్కయంజాల్, ఆదిభట్ల మున్సిపాలిటీలను ఎల్బీనగర్ జోన్ లో కలపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ప్రజలకు కలిగే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని లేఖ రాయడంతో తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మార్పులు చేసి అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో తుర్కయంజాల్, ఆదిభట్ల మున్సిపాలిటీలను ఎల్బీనగర్ జోన్ లో కలుపుతూ ఉత్తర్వులను జారీ చేశారు.ఈ సందర్భంగా హయత్ నగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ వంశీ కృష్ణకు గురువారం సాయంత్రం సర్కిల్ 7 డిప్యూటీ కమీషనర్ మంగ తాయారు తుర్కయంజాల్ కార్యాలయానికి విచ్చేసి సర్కిల్ ఇంచార్జీ కమీషనర్ సత్యనారాయణ రెడ్డితో కలిసి హయత్ నగర్ డిప్యూటీ కమీషనర్ వంశీకృష్ణకు మున్సిపాలిటీకి సంబంధించిన రికార్డులను అందజేశారు.